నవతెలంగాణ

1

వరంగల్

గురువారం జనవరి 25, 2024 www.navatelangana.com

పాఠశాలలో అనిమీయ ముక్తి భారత్

నవతెలంగాణ-మట్టెవాడ



జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం ద్వారా, రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని డీఎంహెచ్‌ఓ కె.వెంకట రమణ తెలిపారు.బుధవారం ధర్మారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అనిమీయ ముక్తి భారత్ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ గోపాల్‌రావు, ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారులు నేహా, హెచ్‌ఎం యాప సాంబయ్య, సి హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో కొనసాగుతున్న ఉద్యోగుల క్రీడలు

నవతెలంగాణ-వరంగల్



గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని బల్దియా ఆధ్వర్యంలో ఉద్యోగులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడల నిర్వహణ బాధ్యులు, డీఎఫ్‌ఓ శంకర్ లింగం తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు సమయభావం దృష్ట్యా క్రికెట్, చెస్, క్యారమ్స్ బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని క్రికెట్ పోటీలను రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో కాజీపేట సెయింట్ గాబ్రియేల్ మైదానంలో నిర్వహించి ఈ పోటీల్లో 8 జట్లు పోటీలో పాల్గొంటున్నాయని, మిగతా క్రీడాంశాలను బల్దియా ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరు గుతుందని,ఇట్టి ఆటలు సింగిల్స్, డబుల్స్‌ప్రాతిపాదికన జరుగుతాయని డీఎఫ్‌ఓ తెలిపారు. బుధవారం ప్రారంభమైన క్రీడ పోటీల్లో ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎస్ ఈ కష్ణారావు, ఈఈ రాజయ్య, జేఏఓ సరిత, ఏఈ లు సరిత,మేనక,ప్రవలిక తదితరులు పాల్గొన్నారు.

100 ఫీట్ల రోడ్డులో అక్రమ నిర్మాణ కూల్చివేత



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధి ఎనుమానుల 100 ఫీట్ రోడ్ ప్రాంతంలో లో అక్రమంగా కబ్జాచేసి నిర్మించిన కట్టడాన్ని బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్, డీఆర్‌ఎఫ్ విభాగాలు పోలీస్ వారి సహకారం తో కూల్చివేసినట్లు సిటీప్లానర్ వెంకన్న తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కమీషనర్ ఆదేశాలమేరకు అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుందని, ఏనుమాముల వంద ఫీట్ల రోడ్డు ప్రాంతం లో రోడ్డును ఆక్రమించుకొని అక్రమంగా ఇంటి నిర్మాణం చేసిన యజమానికి నోటీసులు జారీ చేసినప్పటికీ వారి నుండి ఎలాంటి వివరణ రాకపోవడం, ఆ ఇంటికి తాళంవేసి ఉండడంతో బుధవారం పోలీసుల సమక్షంలో వీడియో రికార్డింగ్ ద్వారా పంచనామా నిర్వహిం చి కూల్చివేయడం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణా లను ఉపేక్షించేది లేదని, నిబంధనలకు లోబడి అనుమతులు పొంది నిర్మాణాలు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీబీఓలు శ్రీకాంత్, నరేందర్, రాజునాయక్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

నీటిసంపులో పడి చిన్నారి మృతి

నవతెలంగాణ-దుగ్గొండి



ప్రమాదవశాత్తు నీటి సంపులు పడి బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని చలపర్తి బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చలపర్తికి చెందిన గుండెబోయిన కీర్తన, జగదీష్‌లకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బుధవారం తల్లి కీర్తన తన చిన్న కుమార్తె తో కలిసి బయటకువెళ్లింది. ఇంటి ఆవరణలో ఆడుకుంటున్న దిత్రిక (2) ఇంటి పక్కనే ఉన్న నీటిసంపులో పడి పోయింది. కొంత సమయం తరువాత ఇంటికి వచ్చిన కీర్తనకు పెద్ద కుమార్తె కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి చివరకు నీటిసం పులో పడిన కుమార్తెను గమనించి పెద్దపెట్టున ఏడుస్తుండడంతో తల్లి రోధనలు విన్న చుట్టుపక్కల వారు వచ్చి నీటిసంపులోని దిత్రికను బయటకు తీయగా ఆమె అప్పటికే మృతిచెంది ఉంది. తండ్రి జగదీష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

గండ్రజ్యోతి పాదయాత్రకు ఉద్యమకారుల స్వాగతం

నవతెలంగాణ-నెక్కొండ



వరంగల్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి భూపాలపల్లి నుండి తిరుపతి దేవస్థానం వరకు చేపట్టిన పాదయాత్ర మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్‌ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పాదయాత్రకు స్వాగతం పలికారు. పాదయాత్ర విజయవంతం కావాలని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, కొనిజేటి బిక్షపతి, డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, శాడ సరితారెడ్డి, శాడ అనితరెడ్డి, నాదేండ్లప్రసాద్ పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీలకు విద్యోదయ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోని విద్యోదయ గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీల్లో ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చల్ల నాగార్జున్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న టి.అవినాష్, ఏడోవ తరగతి చదువుతున్న బి.యమున, బి.జాహ్నవివిద్యార్థులను వరంగల్ నెట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ సూర్యారావు, లిల్లీలు జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను కరెస్పాండెంట్ చల్లా నాగార్జున్‌రెడ్డి, డైరెక్టర్ చల్లా పారిజాతం, ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం డి.షరీఫ్, పీడీ అఖిల్ అభినందించారు.

గ్రామాలకు జిల్లా స్థాయి అవార్డులు

నవతెలంగాణ-నల్లబెల్లి



జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మండలంలోని కొండాపురం, రాంపూర్ గ్రామాలకు మండల స్థాయి అవార్డులు అందించిన జిల్లా శిశు, మహిళ సంక్షేమ శాఖ మండలంలోని కొండాపూర్, రాంపూర్ గ్రామాలు బాల్యవివాహాలు లేని గ్రామాలుగా జిల్లాస్థాయిలో ఎంపిక కావడంతో గ్రామాలకు సంబంధించిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర గ్రామ అధికారులను వరంగల్ లోని కొత్తవాడ పద్మశాలి భవన్లో బుధవారం జిల్లా శిశు మహిళా సంక్షేమశాఖ, జిల్లా శాఖ అధికారులు, డి డబ్ల్యు ఓ శారద, డీఈవో వాసంతి, డిపిఓ కల్పన చేతుల మీదుగా జిల్లాస్థాయి అవార్డులను అందుకున్నారు. అవార్డు రావడానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ సర్పంచులు కతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నాంపల్లి రాజయ్య అన్నారు. మండలంలోని రంగాపురంలో యుటిఎఫ్ టేబుల్ క్యాలెండర్‌ను బుధవారం మండల నోడల్ అధికారి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిప బకాయిలను వెంటనే చెల్లించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం టెట్ సమస్యపై తగునిర్ణయం తీసుకొని వెంటనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రాజిరెడ్డి, వరంగల్ జిల్లా కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, మండల కోశాధికారి ఎండి.రాయబోస్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మట్టెవాడ

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి, జిల్లాకార్యదర్శి ముక్కెర రామస్వామిలు కార్మికులకు పిలుపునిచ్చారు. సమ్మె విజయవంత చేయడంలో భాగంగా బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి కరీమాబాద్ ఏరియాలో ప్రధానోపాధ్యాయు లకు సీఐటీయూ నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరునెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని ,పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని సంతకాల సేకరణతో పాటు సర్వే నిర్వహించారు. ప్రభుత్వం కోడిగుడ్డుకు రూ.5లు కట్టిస్తే రూ.7లతో పిల్లలకు కోడిగుడ్లు వండి పెడుతున్న పరిస్థితి నెలకొందని అలాగే మిక్స్‌కర్రీస్, జావా అనేక రకాల కూరగాయలు పెట్టాలని ప్రభుత్వం, అధికారుల నుండి ఒత్తిడి వస్తుందని, కార్మికులకు గత ఏడునెలల నుండి పెండింగ్ బిల్లురాక అప్పులు తీసుకువచ్చి వండిపెడుతున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర సరుకులు ధరలతో చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు.

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్న భోజన కార్మికులను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు బడ్జెట్లో 60 శాతాన్ని నిధులను తగ్గించి ఎప్పుడైనా వీళ్ళ పనిని నిలిపివేయాలని ప్రయత్నం కొనసాగుతుందన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పాలని ప్రయత్నం జరుగుతుందన్నారు. అందుకోసమే బిజెపి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరుగు సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను కేంద్రప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఫిబ్రవరి 16న జరుగు సమ్మెలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సాంబలక్ష్మి, రమ, రజిని, నజియా, శ్యామల, విమల,కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంట్ అభివృద్ధికి రూ.3268.68 కోట్లనిధులు

- **ఎంపీ పసునూరి దయాకర్**



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పార్లమెంట్ అభివృద్ధి చేసుకోవడానికి రూ.3268.68 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తీసుకొచ్చామని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. హనుమకొండ హరిత కాకతీయ హోటల్ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో తమ ప్రభుత్వం లేనప్పటికీ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్‌కే అత్యధికంగా నిధులు తీసుకొచ్చామన్నారు.

రామప్పకు యునెస్కో గుర్తింపు లభించడం గర్వకారణమన్నారు. ఎంపీ బండిసంజయ్, ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిగతంలో ఎంపీగా పనిచేసినప్పుడు కూడా నిధులు వరంగల్ కంటే ఎక్కువగా తీసుకురాలేదన్నారు. స్మార్ట్ సిటీ, హృదయ్, అమృత్ పథకం కింద నిధులు తీసుకొచ్చామన్నారు. కార్యకర్తలు ఎవరైనా సమస్యలతోవస్తే చొరవతీసుకొని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశానన్నారు. ఒక ఆర్టిస్ట్‌గా ఉన్న తాను ప్రజల ఆశీర్వదించి రెండుసార్లు ఎంపీ స్థాయికి చేర్చి ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వరంగల్ రూపురేఖలు ఎలా ఉన్నాయో తెలంగాణ వచ్చిన తర్వాత వరంగల్ రూపురేఖలు ఎలా ఉన్నాయో గమనించాలన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బీదల ఇళ్ల ల్లో పెళ్లిళ్లు చేయాలంటే ఇబ్బంది పడుతున్నారని ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టారని, అదేవిధంగా 24 గంటల కరెంటు అంద జేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.

ప్రజలకు సేవ చేయడా నికి వచ్చాను కానీ కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లపేరుతో ఒకపైసా కూడా తీసుకోలేదని తెలిపారు. అధిష్టానం ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ టికెట్ ఇస్తే ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్కే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజ్ వ్యవస్థ-పట్టించుకోని అధికారులు

- **అవస్థలు పడుతున్న ప్రజలు, వాహనదారులు**

నవతెలంగాణ-గీసుగొండ



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేసే అధికారుల పనితీరుపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రజలకు మెరుగైన సేవ చేయాల్సిన అధికారులే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధుల పట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులను నిర్వహించాల్సిన అధికారుల పనితీరు కంచె చేను మేసిన చందంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా అధికారుల పనితీరులో మార్పు కనిపించడంలేదన్న అపవాదు మూటకట్టుకుంటున్న కొందరు అధికారుల పనితీరుకు అద్దం పట్టే ఘటన గీసుగొండ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, పాలకుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే.. గీసుగొండ మండలం కొనాయిమాకుల గ్రామపంచాయతీ పరిధి వరంగల్-నర్సంపేట పరిధి ఊకల్ క్రాసు రోడ్డు టెక్స్టైల్ పార్క్ వెళ్లే రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఇండ్లలోని మురుగునీరు ప్రధాన రహదారిపైకి చేరడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నా సంబంధిత పంచాయతీ అధికారులుపట్టించుకోకపోవడంపైస్థానికులుమండిపడుతున్నారు. నూతనంగా రహదారులు నిర్మాణం చేపట్టే ముందుకు డ్రైనేజీ వ్యవస్థను అనుసంధానం చేస్తూ సీసీరోడ్ల నిర్మాణం చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా సీసీ వేయడంతో ఇండ్లలోని మురుగు నీరు ప్రధాన రహదారిపైకి చేరడం వల్లే ప్రమదాలు సంబంధించి వాహనదారులు ప్రాణాల పోగొట్టుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారులకు ప్రజల ప్రాణాలు పోతున్న లెక్క చేయకుండా మురుగునీరు ప్రధాన రహదారిపైకి చేరకుండా నివారణ చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఊకల్ క్రాసురోడ్డు టెక్స్టైల్ పార్క్‌కు వెళ్లే రహదారిపైకి ముగురు నీరు చేరి వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్వంత ఖర్చులతో అండర్ డ్రైనేజీ నిర్మించుకున్నాం

గ్రామ పంచాయతీ పరిధిలో పన్నులు కడుతున్నా కనీస వసతులు కల్పించడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు నిధులు లేవని ముందుగా స్వంత ఖర్చులతో డ్రైనేజీ సిస్టంను ఏర్పాటు చేసుకుంటే పంచాయతీలో తీర్మాణం చేసి సర్దుబాటు చేస్తామని హామీ ఇవ్వగా రూ.16వేలతో అండర్ డ్రైనేజీ పైప్‌లైన్‌తో డ్రైనేజీ సిస్టంను ఏర్పాటు చేసుకున్నట్లు ఇంటి యజమానులు చెబుతున్నారు. పంచాయతీకి పన్నులు కడుతున్నప్పటికి కనీస వసతులు కల్పించకుండా అధికారులు ఇబ్బందులు పెట్టడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. స్వంత ఖర్చులతో డ్రైనేజీ నిర్మించి 6 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పెట్టిన ఖర్చులు ఇవ్వకపోవడం వెనక ఆంతర్యమేంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈవ్యవహారంపై జిల్లా పంచాయతీ అధికారి విచారణ జరిపితే తప్పా నిధుల విషయం తేలేటట్టు లేదన్న ఆరోపణలున్నాయి. ఇక అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

మోటర్‌సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలి : ప్రజా సంఘాలు

నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న జరుగు మోటర్‌సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్రఅధ్యక్షులు ఆరెల్లి కృష్ణ ,ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజులు కోరారు. బుధవారం నగరంలోని గవిచర్ల క్రాస్ జంక్షన్ వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు)ల ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన తెలియజేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆరెల్లి కృష్ణ,రాచర్ల బాలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, అక్బర్, కష్ణ, హరిబాబు, కరుణాకర్, సాంబయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అన్నారం షరీఫ్ దర్గా ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అన్నారం షరీఫ్ లో కొలువైన హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావళి దర్గాలో ఉర్సు ఉత్సవాలకు దర్గా ముస్తాబైంది. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు కేటాయించిన నిధులతో దర్గాకు పెయింటింగ్ వర్క్, లైటింగ్ వర్కు పూర్తి చేశారు. ఈనెల 27 శనివారం నుండి ప్రారంభమై 29 సోమవారం వరకు జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను డీపీఓ కల్పన, జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్‌పాషా, ఎంపిడివో సంతోష్‌కుమార్, ఎంపీవో పాక శ్రీనివాస్, ఎస్సై వీరభద్రరావు పరిశీలించారు. ఉర్సు ఉత్సవాల ప్రారంభం నుండి ముగిసేవరకు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు,ఉత్సవాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వక్ఫ్‌బోర్డ్, గ్రామ పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. భక్తులకు తాగు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వక్ఫ్ అధికారులను ఆదేశించారు. గంధం ఊరేగింపు కోసం భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై వీరభద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా దర్గాను సందర్శించి గ్రామంలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. జాతర లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులు, ప్రజలు ఉర్సుఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి జాతర విజయవంతం కావడానికి తమ తోడ్పాటును అందించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునుకుంట్ల యశోద, పంచాయతీ కార్యదర్శి మోహిన్ పాల్గొన్నారు.

ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మండలంలోని అన్నారం షరీఫ్ దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాల్లో బుధవారం పర్వతగిరి మండల కేంద్రంలోని అన్నారంషరీఫ్ యాకుబ్ షావలి దర్గాఉర్సు ఉత్సవాలు ఈనెల 27 నుండి ప్రారంభం కానున్న నేపథ్యం లో కాంగ్రెస్ నాయకులు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, గొడుగు రమేష్, అఖిల్, వినయ్, రాజబాబు, మోహన్, బిచ్చులు పాల్గొన్నారు.

కళాకారిణికి సన్మానం

నవతెలంగాణ-మట్టెవాడ

జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ శివనగర్ కు చెందిన కుసుమ చందన అనే కళాకారిణి బాపు పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా భారతి చారిటబుల్ ట్రస్ట్ తరఫున బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలికలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే ఈ రంగాలనైనా ప్రతిభ పాటపాటవాలు పొందడంలో పురస్కారాలు కైవసం చేసుకుంటారన్నారు.

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

పర్వతగిరి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు పాత్ర ఎంతో కీలక పాత్ర వహిస్తుందని మండల నోడల్ అధికారి లింగారెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ టి.వెంకటస్వామిచేతుల మీదుగా పిఆర్టియు డైరీ, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ వీరభద్రరావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య రాములు, ప్రధాన కార్యదర్శి ఉగ్గే రమేష్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పొనుగోటి అశోక్ రావు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సురేష్, ఖలీల్, లింగమూర్తి, కిషోర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO. 449 OF 2023.

Between:
Pasthala Natraj Sharma and others ...Plaintiffs
And
State of Telangana rep. by District Collector, Warangal and others ...Defendants

NOTICE

To
D-2) To whomsoever it may concern

Please take notice that the above suit vide O.S.No.449/2023 filed by the plaintiff for declaration to declare them as legal heirs of the deceased late Pasthala Papaiah Sharma, S/o. late Rajaiah and the same is posted for appearance on 07-02-2024, if anybody have any claims or objections, they may appear on 07-02-2024 either in person or through an advocate before the Hon'ble II Addl. Junior Civil Judge Court, Warangal at 10.30 AM. If anybody fails to appear on 07-02-2024 the matter will be decided as per the documents available on record.

// BY ORDER OF THE COURT //
MOHD. AZHAR
Advocate,
Hanumakonda.

IN THE COURT OF THE PRINICIPAL DISTRICT JUDGE AT: SURYAPET
I.A.No. 520 OF 2023
IN
O.S.No.27 OF 2019

Between:
Peddi Ramesh & Another ...Plaintiffs
And
C. Janaiah @ Cherukupally Janaiah & Another ...Defendants
C. Nirmalamma & Others
..Proposed Respondents No.3 to 6 /Proposed Defendants No.3 to 6 ...Defendants

NOTICE

To
Kommakula Aaradhana D/o: Janaiah @ Janardhan, age: 45 years, Occ: House Wife, R/o: H.No. 4-1-232, Kothuru, Hanmakonda, Hanmakonda Dist.
...Proposed Respondent No. 6 /Proposed Defendant No. 6

Please take notice that the above named plaintiffs filed suit for specific performanance of contract against the D-1 & D-2. That D1 died leaving behind you and 3 others as his legal heirs. That you are the necessary party to the suit as such plaintiff filed petition for bring you as a legal heir to the Janaiah on record as respondent No.6 that notices not served on you. As such as per the orders of the Hon'ble court the plaintiff issued notices through paper publication for your appearance and that the above case is posted to 30-01-2024 at 10.30 a.m., for your appearance. If you fail to attend before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence, as per law.

//BY ORDER OF THE COURT//
BANALA VIJAYA KUMAR,
M.KISHORE,M.MALLAIAH,
K.RAMESH,
V.ANIL KUMAR YADAV,
ADVOCATE'S,SURYAPET
CELL No.9848276026.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER REDRESSAL DISPUTES COMMISSION. AT: KHAIRATABAD,
FAIA NO/ 2035/2019
IN
FA No. 331/2023

Between
1. Suvarna(Kranthi) Hybrid Seeds Pvt.Ltd., Situated at 173, N-HIG-B, 5th Phase, Ground Floor, Block No.3, KHB, Yelahanka, Banglore Rep by its Manager N. Shreedhar.
...APPELLANT/OPP.PARTY
AND
1. Yegge Ramesh S/o. Ilaiah Aged: 40 Yrs Occ: Agriculture R/o. Chandaraiahpalli Village Narsampet Mandal, Warangal Rural District
..RESPONDENT/COMPLAINANT
2. Balaji Agencies, H.No. 8-5-51, Beside Pochammagudi, Station Road, Warangal-506002-
...RESPONDENT/OPP.PARTY

In obedience to the directions of the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission in FA No.331/2023 dated 02-01-2024 directed the Petitioner to get the Notice published in the local edition of Nava Telangana News paper, and accordingly the publication is being made. The matter now stands posted to 20-2-2024, for Respondent No. 2, appearance either in person or through a counsel. If you fail to appear, the Hon'ble commission may pass appropriate orders by setting you as exparte.

BY ORDER OF STATE COMMISSION
Counsel for Appellant
A.Naveen Kumar
B.A., LL.M. (NALSAR)
15-93 Kodandaramnagar,
Dilsukhnagar, Hyderabad
Cell: 9700380730
9440234117

BEFORE THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION HYDERABAD-II
C.C.No.203 of 2023

BETWEEN:
Ammanaganti Goverdhan Reddy
......COMPLAINANT
AND
The Foreman-cum-Branch Manager, M/s.Akshara Chit Fund Private Limited.,Nagole,Hyderabad & Others
.....OPPOSITE PARTIES 1 to 3

To,
1.The Managing Director, M/s. Akshara Chit Fund PrivateLimited., 6-1-225, 2nd Floor, Central Shopping Mall, Opposite: Prodduturi Complex, Main Road,Hanamkonda District: Warangal Urban-506 001 .T.S
...Opposite Party: 2
2.Chairman, M/s.Akshara Chit Fund Private Limited.,6-1-225, 2nd Floor, Central Shopping Mall, Opposite: Prodduturi Complex, Main Road, Hanamkonda, District: Warangal Urban-506001.T.S.
...Opposite Party:3

Whereas the above named Complainant has filed the above Case against you both and another. Please take notice that the above Case is posted **to 22-02-2024** for your appearance either in person or through your pleader with your defence if any **at 10-30.A.M.** on the above date, failing which the case will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, HYDERABAD-II)

K.VIJAYENDER REDDY
ADVOCATE
15A, 3-4-757/22, APBH.Buildings,
Barkatpura,Hyderabad-500027
COUNSEL FOR THE COMPLAINANT

బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-శాయంపేట



బాలికలు లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధనకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని వైద్యాధికారి డాక్టర్ విద్య శ్రీ అన్నారు. మండలంలోని గోవిందాపూర్ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను స్పెషల్ ఆఫీసర్ మాధవి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా వైద్యాధికారి విద్యశ్రీ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తయారు చేసిన వొకేషనల్ మెటీరియల్ ను చూసి అభినందించారు. బాలికల సాధికారత, ఆరోగ్య విద్య గురించి వివరించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడ్ల దొంగతనంలో ఇద్దరు నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట



ఎడ్ల దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను పట్టుకొని అరెస్టుచేసి కోర్టులో హాజరు పరిచినట్లు శాయంపేట సర్కిల్ సీఐ మల్లేష్ తెలిపారు. మండల కేంద్రంలో ఎస్సై దేవేందర్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరకాలకు చెందిన మోరే సాయి కుమార్ దొంగతనంచేస్తూ జల్సాలకు అలవాటు పడ్డాడు. పరకాలలోని ఎండి.అనీఫ్ మటన్ షాప్‌లో పని చేసే సాయికి యజమాని ఇచ్చే డబ్బులు సరిపోకపోవడంతో గ్రామాల్లో కట్టేసి ఉంచిన ఎడ్లను దొంగతనం చేస్తూ అనీఫ్‌కు అప్పగించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. దొంగిలించబడిన ఎద్దుల యజమానులు పెద్దకోడెపాకకు చెందిన బుట్టి చంద్రమోహన్, తహరాపూర్ భారత బిక్షపతిలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు సిసి కెమెరా ఫుటేజ్ ల ఆధారంగా సాయికుమార్, అనీఫ్‌లను గుర్తించారు. పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.

తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్

- **భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



నవతెలంగాణ-శాయంపేట

రూ.16,500 కోట్ల నిధులతో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగంచేసి రూ.20 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. మండల కేంద్రంలోని ఎస్వీకేకె ఫంక్షన్ హాల్‌లో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన కార్యకర్తల జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ హాజరై మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల నిధులను నీళ్లలో ముంచారని, రూ.25 వేల కోట్లను సీఎండీ ప్రభాకర్ రావు విద్యుత్ శాఖకు అప్పులు తెచ్చారని, రూ.60వేల కోట్ల నిధులను మిషన్ భగీరథలో మాజీ సీఎం కేసీఆర్ అవినీతిమయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల్లో ఆరు గ్యారెంటీ పథకాల్లో రెండు పథకాలను అమలు చేస్తున్నామని, మిగిలిన నాలుగు పథకాలు కూడా త్వరలో అమలు చేస్తామన్నారు. నిరుపేదలకు ఏ ఒక్క రూపాయి లంచం లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటే పదవులు మన వెంట పరుగెత్తుకుంటూ వస్తాయన్నారు. గ్రామాల్లో రాజులా ఉంటే ప్రజలే కర్ర కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. తాను గ్రామ శాఖ అధ్యక్షుడిగా, సర్పంచ్‌గా, పార్టీ మండల అధ్యక్షునిగా, జిల్లా అధ్యక్షునిగా పనిచేసి, రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయి, మూడోసారి 1,20,000 ఓట్లతో గెలిచానని గుర్తు చేశారు. కష్టపడిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని పదవులతో అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న బాలాజీ, రోటో సాండ్లపై విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులతో విచారణ చేపడతామని భూములను ఆక్రమిస్తే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

భారీ వర్షాలతో భూపాలపల్లి నియోజకవర్గంలో 124 చెరువులు తెగిపోగా అప్పటి ఎమ్మెల్యే పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తాను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లాలని అతి త్వరలోనే వానకాల పంటలకు సాగునీరుందేల 124 చెరువులలో శాశ్వత మరమ్మత్తు పనులను చేపడతానన్నారు. తన చివరి ప్రాణం ఉన్నంతవరకు నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తానని, రాష్ట్రంలో భూపాలపల్లి నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ భూముల్లో వేసుకున్న గుడిసెవాసుల సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సభ్యత్వాలను రెన్యువల్ చేసుకోవాలని, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, సర్పంచ్‌లు కందగట్ల రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలు బాసాని చంద్రప్రకాష్, గజ్జి ఐలయ్య, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసీ మాజీ ఛైర్మన్ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దుబాసి కష్ణమూర్తి, కుమారస్వామి, పోతు కృష్ణమూర్తి, కొమ్మల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్**

నవతెలంగాణ-హన్మకొండ



అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సుర్జిత్‌నగర్ అభివృద్ధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కారు ఉపేందర్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న హనుమకొండ 31వ డివిజన్ న్యూశాంపేటలో గల సుర్జీత్‌నగర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన కరపత్రాలను దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని, అతని గొప్పతనం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. దూర దృష్టి గల నాయకుడు మాత్రమే కాదని తాను సంఘసంస్కర్త,న్యాయ నిపుణుడు, ఆర్థికవేత్త, పండితుడు కూడా అని అన్నారు. శాయంపేట 31 వ డివిజన్ సుర్జీత్ నగర్‌లో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సుజిత్‌నగర్ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో కుడా మాజీ ఛైర్మన్ సుందర్ రాజుయాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, పులి రజినీ కాంత్, జోరిక రమేష్, అనిల్, పరుశురాం,జానకి రాములు, సురావు కృష్ణ, శ్రీధర్, ఎర్రచంద్రమౌళి, స్వా మి, మల్లేశం, రఘు, భాగ్యలక్ష్మి, కనకరాజు పాల్గొన్నారు.

జిల్లా క్రీడా అధికారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నవతెలంగాణ-హన్మకొండ



ఇటీవల ఢిల్లీలో డిసెంబర్ 26 నుండి 29 వరకు జరిగిన స్కూల్ గేమ్స్ నేషనల్స్‌లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ హనుమకొండ జిల్లా నందు రెజ్లింగ్ క్రీడలో శిక్షణ పొందుతున్నటువంటి క్రీడాకారుల్లో ఇద్దరు క్రీడాకారులు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు ఎంపికవడం జరిగినది. ఇందులో ఎ.రాహుల్ గ్రీకోరోమన్ 55 కేజీల బరువు విభాగంలో కాంస్య పతకం సాధించగా వీ.గణేష్ గ్రీకోరోమన్ 65 కేజీల బరువు విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఎంపికైనారు. జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోత్ అశోక్ కుమార్, తెలంగాణ ఖేలో ఇండియా టీం కోచ్‌గా ఎంపికైనందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులను నాయిని రాజేందర్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజీజ్ ఖాన్, గుగులోత్ అశోక్ కుమార్, ట్రైనర్ కందికొండ రాజు, కోచ్‌లు సిబ్బంది అభినందించి సన్మానించినారు. ఈనెల 26 నుండి 31 వరకు తమిళనాడులో జరగబోయే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో అత్యుత్తమంగా రాణించి హనుమకొండ జిల్లాకు పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించినారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు



ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రెడ్ క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉచిత సంచార వాహనం వైద్య శిబిరం 60 ఏళ్లు పైబడిన వద్దులకు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించి 92 మందికి బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ పర్సన్ విత్ డిజెబిలిటీస్, భారత ప్రభుత్వ సహకారంతో వద్దులకు ఇంటి వద్దనే సేవల అందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ డాక్టర్‌టి. మదన్మోహన్ రావు, డాక్టర్ మహమూద్ తహమహమూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లేపెల్లి శివకుమార్, గంగాధర్, బి.అనిల్, నరసింహచారి, పోషాలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హరితహారం బెడ్లను పరిశీలించిన ఎంపీపీ

నవతెలంగాణ-దామెర



మొక్కల సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఎంపీ పీ కాగితాల శంకర్ అన్నారు. బుధవారం దామెర మండలంలోని లాదెళ్లలోని హరిత హారం బెడ్లను పరిశీలించారు .అనంతరం మాట్లాడుతూ బలమైన పోషక విలువలు గల మట్టితో పాలిథిన్ కవర్లలో నింపి విత్తనాలను నాటి నీటిని అందించాలని అన్నారు. ప్రజలకు అవసరము అయిన మొక్కలను విరివిగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శారద, పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, వనసంరక్షణ బాధ్యులు పాల్గొన్నారు.

స్పర్శ లెప్రసీ అవగాహన ఉద్యమం

నవతెలంగాణ-మట్టెవాడ

జాతీయ కుష్టు వ్యాధి ని ర్మూలన కార్యక్రమాల్లో భా గంగా స్పర్శ లెప్రసీ అవగా హన ఉద్యమం కార్యక్రమా నికి డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెం కటరమణ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహారెడ్డి,ఫిజియోథెరపిస్ట్ అనుపమ పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలి

నల్లబెల్లి : సమాచార హక్కు 2005 చట్టం ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని తహశీల్దార్ బి.రాజేష్ అన్నారు. మండల కేంద్రంలోని తహశీ ల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను తహశీల్దార్ రాజేష్, నియోజకవర్గ ఆర్టిఐ అధ్యక్షులు చెట్టే రమేష్, కృష్ణ, ఉడత రాజు, రాజు ఆవిష్కరించారు.

రాష్ట్ర విద్యా మహాసభలు జయప్రదం చేయాలి

హనుమకొండ : టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11 12 తేదీల్లో ఖమ్మంలో జరిగే టీపీటీఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ బుధవారం హనుమకొండ ప్రభుత్వ ఉన్నత పాఠాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని, సంపాదకులు వి.అజయ్‌బాబు, బెల్లం కొండరమేష్, వెంకటేశ్వర్లు, పూజారి మనోజ్, ఉపాధ్యక్షులు జె.స్వామి, వి.రవీందర్, లక్ష్మి పతి కార్యదర్శులు మల్లయ్య, బందు ప్రసాద్,ఈదులవీరాస్వామి, ఉత్కూరి అశోక్, భీమళ్ల సారయ్య, సురేష్ గుప్త, చక్రునాయక్, రాజేష్ పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలి : కడియం





నవతెలంగాణ-ధర్మసాగర్

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ నిమ్మ కవితరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరు కావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధశాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు వారి శాఖల్లో చేసిన పనులను వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చెల్లిస్తామని చెప్పి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి 45 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు రైతులకు రైతుబంధు, రుణమాఫీ అందించిన దాఖలాలు లేవన్నారు. మండలంలో దాదాపు 11 హెక్టార్లు 80శాతం వరినాట్లు రైతులు నాటుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులకు రైతుబంధు, రుణమాఫీ రైతులకు చెల్లిస్తే ఎంతో ఉపయోగపడేదన్నారు. రాష్ట్రంలో ప్రజా అభీష్టాన్ని స్వాగతిస్తున్నామని ఇది నిరంతరం కొనసాగుతుందని గుర్తు చేశారు. వారి అభీష్టం మేరకు ఈ ప్రభుత్వం పాలన కొనసాగించాలన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలోని మండలాల్లో గ్రామపంచాయతీలో చేసిన అభివద్ధి పనులకు కేటాయించిన నిధులను చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ చూపి అభివృద్ధి సంక్షేమంలో ఆగి ఉన్న పనుల నిధులను యధావిధిగా కొనసాగించేలా స్పష్టతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈనెల 31 వరకు సర్పంచుల పదవీకాలం ముగియనున్న తరుణంలో గ్రామాల్లో వారు చేసిన పనుల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వంఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా నిధులను చెల్లించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో మిగిలిఉన్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కొత్త టెండర్లను ఆహ్వానించి, అగ్రిమెంట్ చేసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా అధికారులు ప్రజా ఉపయోగకరమైన పనుల విషయాల్లో సర్పంచులు చేసిన పనులకు నిధుల విడుదలలో కాలయాపన చేయకుండా సమస్యలను పరిష్కరించడంలో స్పష్టతనివ్వాలని హెచ్చరించారు. లేదు కావాలని కాలయాపన చేసే అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్పంచ్‌ల ఉద్దేశించి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెప్రగతి కార్యక్రమంలో గ్రామాలకు సర్పంచులు చేసిన మౌలిక సదుపాయాలు స్మశాన వాటిక, డంపింగ్ యార్డు, కొత్త గ్రామపంచాయతీ నిర్మాణాలు, కమ్యూనిటీహాళ్లు, ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలను నిర్మించడం గొప్పవరమని గుర్తు చేశారు. ప్రతి సర్పంచ్ ప్రస్తుత కాలం ముగుస్తుందనేది కాకుండా ప్రజల మధ్య ఉండే వారికి, ప్రజలే వెతుక్కుంటూ అవకాశాలు కల్పిస్తారని ఆరోపించారు. అనంతరం మండలంలోని సర్పంచ్‌లందరిని ఆయన శాలువాలతో సత్కరించగా సర్పంచ్‌లు గజమాలలు, శాలువాలతో ఎమ్మెల్యేలు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జోహార్ రెడ్డి, తహశీల్దార్ సదానందం, జెడ్పీటీసీ పిట్టల శ్రీలత, జిల్లా కో-ఆప్షన్ సభ్యురాలు మహమ్మద్ జుబేదా లాల్, బండారు రవీందర్, మండల కోఆప్షన్ సభ్యులు సుకూర్, ఎంపీఓ కర్ణాకర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ గోపీనాథ్, అధికారులు, సర్పంచ్‌లు పెసరు రమేష్, ఎర్రబెల్లి శరత్, మామిడి రవీందర్ యాదవ్, ఎంపీటీసీలు బొడ్డు శోభ, వనమాల తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించిన సీఎండీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎంపీడీసీఎల్ సీఎండీ కే వరుణ్ రెడ్డి ఎల్కతుర్తి మండలంలో బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. దామెర సబ్ స్టేషన్, చింతలపల్లిలో ట్రాన్స్ ఫార్మర్ ను పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంట ఏఈ లక్ష్మణ్ నాయక్, లైన్ మన్ సంజీవ్, సిబ్బంది బాబునాయక్ తదితరులు ఉన్నారు.

ప్రజలతో మమేకమైనప్పుడే గుర్తింపు

నవతెలంగాణ-శాయంపేట



ప్రజలతో మమేకమై పని చేసినప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ అన్నారు. శాయంపేట మండల ఎంపీడీవోగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఆమంచ కృష్ణమూర్తికి బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో కృష్ణమూర్తిని పూలమాలలు, శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, ఎంపీఓ రంజిత్ కుమార్, ఏపీఓ కీర్తి అనిత, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగ, కార్మిక, ప్రజావ్యతిరేక ఆందోళనలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు ,కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ,కార్మిక సంఘాల వేదిక ఇచ్చిన దేశవ్యాపిత ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లుగా మార్చడం, రైతుల ప్రయోజనాలను కాలరాసే నల్ల చట్టాలను తేవడం దారుణమన్నారు. ఫిబ్రవరి 16న సార్వత్రిక పారిశ్రామిక సమ్మె గ్రామీణబంద్ జరగనున్నాయని, ఈ ఆందోళన పోరాట కార్యక్రమాల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘటిత మరియు సంఘటిత కార్మికులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

న్యూలయోలా హైస్కూల్లో షేరింగ్ డే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

న్యూ లయోలా హై స్కూల్ కుమార్ పెళ్లి మార్కెట్ హనుమ కొండలో షేరింగ్ డే నిర్వహించ డం జరిగింది. విద్యార్థులు తీసు కువచ్చిన భోజనాలను ఒకరికొ కరు పంచుకుని కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూ ల్ మేనేజ్మెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్, కార్తీక్, వైష్ణవి ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అధ్యాపక బృందం సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూరు

అంతర్రాష్ట్ర హ్యాండ్ బాల్ పోటీల్లో వరంగల్ జిల్లా జట్టు త రపున పోటీల్లో పాల్గొన్న ఆత్మ కూరు ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఇంటర్ ద్వితీయ సంవ త్సరం చదువుతున్న హౌజుబుజు ర్గుకు చెందిన సయ్యద్ ఇమామ్ పాషా, ఫాతిమా బేగంల కుమార్తె సయ్యద్ కరిష్మా బేగంను బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

పౌష్టికాహారంతోనే పిల్లల్లో ఎదుగుదల

నవతెలంగాణ-పర్వతగిరి

పిల్లల ఎదుగుదల కోసం పౌష్టికఆహారం తప్పనిసరి ఇవ్వాలని సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్ అన్నారు. మండలం లోని గోపనపల్లి అంగన్వాడీ సెంటర్ లో బుధవారం ఘనంగా అన్న ప్రాసన, బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పూర్ణచందర్, ఉపాధ్యాయులు వాసవి, శ్వేత, అంగన్‌వాడీ టీచర్ ఉపేంద్ర, నాగార్జున, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



నవతెలంగాణ-ఆత్మకూరు

అగ్రంపహాడ్ మినీమేడారం జాతరఉత్సవ ఏర్పాట్లను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కి షోర్ ఝా పరిశీలించారు. బుధవారం మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న సీపీకి ఆలయ అధికారులు, పూజారులు ఘన స్వాగతం పలికారు. ఇరువురు అమ్మవార్లను దర్శించుకొని పోలీస్ కమిషనర్ ప్రత్యేక పూజలు చేశారు.అనం తరం జాతర సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్‌కమిషనర్ పరిశీలించడంతో పాటు వాహన పార్కింగ్, క్యూలైన్లు, పోలీస్ సిబ్బంది వసతులకు కంట్రోల్ రూం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర పురస్కరించుకొని గుడెప్పాడ్ మీదుగా కొనసాగే వాహనాలు రాకపోకలను ఎలాంటి అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులతో పాటు ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్ కు సూచనలు, సలహాలను అందజేశారు.

బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదులు అందజేసే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. వరంగల్ సీపీ బుధవారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రిసెప్షన్, కమాండ్ కంట్రోల్ రూం తో స్టేషన్ లోని వివిధ విభాగాల్లో అధికారులు, సిబ్బంది పనితీరును సీపీ ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, ఆత్మకూర్ సీఐ రవిరాజు, యంఆర్ఓ జగన్ మోహన్, ఇఓ శేషగిరి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బుధవారం హనుమకొండ లోని లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యందు ఏర్పాటుచేసిన అనీమియా ముక్త్ భారత్ (అనీమియాలేని భారత దేశం) కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం పిహెచ్‌సి వైద్య అధికారులు సిబ్బందితో కలిసి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలోని 8వ తరగతి నుండి 12వ తరగతి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని రక్తహీనత నిర్మూలన కొరకు ఐరన్ పోలిక టాబ్లెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని, రక్తహీనతకు సంబంధించిన హెచ్‌బి శాతాన్ని తెలుసుకో వడం కొరకు డిజిటల్ మీటర్ ద్వారా పరీక్షించడం జరిగిందని తెలిపారు. వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అనిమియా ముక్తభారత్, పోషకాహారం విలువల గురించి మంచిఆరోగ్య సూత్రాల గురించి, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి, పిల్లలకు అవగాహన కల్పించాలని తద్వారా పిల్లల మానసిక స్థితి, రక్తహీనత, పాఠశాలలకు వచ్చే హాజరు శాతాన్ని పెంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ వాణిశ్రీ, వైద్యాధికారిణి డాక్టర్ తేజస్విని, పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీమతి ఉమా, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, ఆర్‌బిఎస్ కే వైద్యాధికారులు డాక్టర్ కుమారస్వామి, దివ్య, సూపర్వైజర్స్ శ్రీనివాస్, పిహెచ్‌ఎన్ రామేశ్వరి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో తాగునీటి కోసం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన రెయిన్ బో యూత్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల బాలవికాస కార్యాలయంలో ఇంచార్జ్ బాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. దానికి వారు సానుకూలంగా స్పందించి బుధవారం గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేశారు. అనంతరం పరీక్ష నిమిత్తం గ్రామంలోని నీటిని తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేందర్, యూత్ అధ్యక్షుడు అంకం రాజు, యూత్ సభ్యుడు రవి, వాటర్ మెన్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ దేవాలయం నిర్మాణానికి యాభైవేల విరాళం

నవతెలంగాణ-రఘునాథపల్లి



మండలం సోమయకుంట గ్రామ పంచాయితీ పరిధిలో నక్కపోక్కలతండాలో గిరిజనుల ఆరాధ్య దైవం మేరమా సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ విజ్ఞప్తి మేరకు భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి యాభైవేల రూపాయల విరాళం అందజేశారు. గ్రామాభివృద్ధికి నా వంతు పూర్తి సహకారం ఉంటుందని, గతంలో గ్రామ బొడ్రాయి ప్రతిష్టకి, గ్రామంలో లైట్ల నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణం, బిటి రోడ్ల నిర్మాణం, గ్రామ పంచాయితీల నిర్మాణం చేసుకున్నామని, మరల కూడా రెండు గ్రామాలు జిల్లాలో ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బిక్కు నాయక్, కేతవత్ నరిసింహనాయక్, గోగులోతు రాజు, గుగులోతు తిరుపతి, గుగొలుతు ఇరియ, గుగులోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ధరణితో దండుగ పాళ్లు - టైటిల్ డీడ్లతో తండ్లాటలు

- కబ్జా కాలం తీయడంతోనే రైతుల అవస్థలు
- ఫీల్డ్ ఎంక్వయిరీలో కూడా తేలని పంచాయతీ
- కొన్ని సర్వే నెంబర్లలో లోతుగా ఫీల్డ్ ఎంక్వయిరీ చేయాల్సి ఉంది : తహసీల్దార్ విశాలాక్షి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ధరణి తేవడంతోనే దండుగ పాళ్లు అవుతున్నారనడానికి మండల కేంద్రంలో గల 494 సర్వే నెంబర్లలో ఉన్న భూమిలో టైటిల్ డీడ్ ఒకరి దగ్గర కబ్జాలో ఒకరు ఉండడంతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో పంచాయతీ ముందుకు వచ్చింది.

ధరణితో దండుగ పాళ్లు అవుతున్న రైతులు

తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో దండుగ పాలే తప్ప రైతులకు మేలు చేయడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు ధరణిలో తన పేరు ఉందంటూ తన జాగాలో అక్రమంగా ప్రభుత్వ అనుమతులు పొందకుండా చెట్లు నరికి వేస్తున్నారని గత ఏడాది క్రితం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడ నరికిన చెట్లను ఫారెస్ట్ ఆఫీసర్లు వచ్చి పరిశీలించి నరికిన రైతులకు భారీగా జరిమానా విధించినట్లు కూడా ఆయా రైతులు ఆవేదన చెందారు.



టైటిల్ డీడ్లతో తండ్లాటలు

నాకే టైటిల్ ఉందని కొందరు రైతులు ధైర్యంగా ఉంటున్నారు. కబ్జాలో లేనప్పటికిని టైటిల్ తీరు ఉండడంతో సదరు రైతులు ఎప్పటికైనా టైటిల్ డీడుతో కబ్జా మీదికి వెళ్ళచ్చు అనే ఉద్దేశంతో కొందరు రైతులు ధైర్యంగా ఉండడం కూడా ఈ మండలంలో కనబడుతున్నది. అసలు కబ్జాకాలం తీయడంతోనే ఈ సమస్యలు నెలకొంటున్నాయని కబ్జాకాలం ఉంటే ఈ పరిస్థితులు ఉండేవి కాదని ఆయా కబ్జాలో ఉన్నటువంటి రైతులు చెబుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కావడానికి ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నప్పటికీ సమస్యలు ఇంకా ఎక్కువ ఉన్నాయే తప్ప తక్కువ కావడం లేదని రైతులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఫీల్డ్ ఎంక్వయిరీలో కూడా తేలని పంచాయతీ

ఇదిలా ఉంటే మండలంలోని పెళ్లికి వెళ్లే మార్గంలో గత కొంతకాలంగా 494 సర్వే నెంబర్లో కొందరు రైతులు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే బుధవారం స్థానిక తహసీల్దార్ విశాలాక్షి డిఐ, సర్వేయర్, సూపరింటెండెంట్‌తో కలిసి ఫీల్డ్ ఎంక్వయిరీకి వెళ్లారు. అక్కడ ఫీల్డ్ ఎంక్వయిరీ చేస్తున్న క్రమంలో ఫిర్యాదు చేసిన రైతు పాలు ఆసక్తికర విషయాలు తహసీల్దార్‌ను అడుగుతుంటే టైటిల్ డీడ్స్ ఎవరికి ఉన్నాయో వారికి హక్కులు ఉంటాయని తెలిపినప్పటికీ ఫిర్యాదు చేసిన రైతు నాకు రికార్డులు చూపించండి అని ఎదురు ప్రశ్నలు వేస్తుండడంతో మీరు కార్యాలయానికి రండి అక్కడ రికార్డులను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ రోజు ఒకే సర్వే నెంబర్‌ను ఎంక్వయిరీ చేశాం ఇంకా కొన్ని సర్వే నెంబర్లు ఎంక్వయిరీ చేశాక సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, తమకు అందిన ఫిర్యాదు మేరకు ఈరోజు 494 సర్వే నెంబర్లు ఎవరెవరైతే కబ్జాలో ఉన్నారో..? ఎవరెవరికి అయితే టైటిల్స్ డీడ్స్ ఉన్నాయో..? పరిశీలించిన తర్వాత వారందరినీ ఒక వేదిక వద్దకు పిలిచి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దారు విశాలాక్షి తెలిపారు.

జీఓ నెం.55ను తక్షణమే రద్దు చేయాలి

- యూనివర్సిటీల్లోని భూముల జోలికొస్తే ఊరుకోం
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం

నవతెలంగాణ-జనగామ



జీఓ నెం.55 ను తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూ పార్క్ వద్ద బుధవారం ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులతో జీవో నెంబర్ 55ను తక్షణమే రద్దు చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీలలో 100 ఎకరాల భూమిని నూతన హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ విడుదల చేసిన జీవో నెంబర్ 55ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ, హార్టికల్చర్ యూనివర్సిటీలలోని భూములను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం ద్వారా యూనివర్సిటీలో జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, వ్యవసాయ కళాశాల భూములను ప్రభుత్వం లాగేసుకుంటే భవిష్యత్తులో వ్యవసాయ, హార్టికల్చర్ విద్యార్థులు పరిశోధనలు ఎక్కడ చేయాలని ప్రశ్నించారు. హైదరాబాద్ చుట్టు పక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్నాయని వాటిని లాక్కొని హైకోర్టు నిర్మాణం చేపట్టాలని, ప్రత్యామ్నాయంగా ఇతర ప్రభుత్వ భూములు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దడిగే సందీప్, జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న, జిల్లా నాయకులు సిహెచ్ రామ్ చరణ్, సోనీ, అశ్విని, రఘు, రాము పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-జనగామ



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికకర్షిక వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యమై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో రైతు సంఘం వ్యవసా కార్మిక సంఘం సంయుక్త సంఘాల టౌన్ కమిటీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సీఐటీయూ టౌన్ కన్వీనర్ సుంచు విజేందర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా బొట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం కొచ్చేముందు ప్రతీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, స్విస్ బ్యాంకులలో దాగి ఉన్న నల్లధనాన్ని బయటకు తీసి పేద ప్రజల ఖాతాలో 15 లక్షల రూపాయల వేస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ బోర్డులను నిర్వీర్యం చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి యాజమాన్యాలకు కార్పొరేట్ కంపెనీలకు ఇష్టాను సారంగా వదిలేసి కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్ల రూపాయల సబ్సిడీలను ఇస్తూ కార్మికుల శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. కేంద్ర బిజెపి సర్కారు రామమందిరం నిర్మాణం పూర్తి చేయకుండా కేవలం ఎన్నికల కోసం శ్రీరాముడిని రాజకీయానికి వాడుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. హిందూ మతాన్ని శ్రీరాముడిని తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటే ప్రజలు ఆ భ్రమలలో పడ్డారన్నారు.

ప్రజలను కార్మికులను కర్షకులను ఐక్యంగా మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఇట్టి కుట్రలను యావత్ భారత కార్మిక లోకం కర్షక లోకం తిప్పి కొట్టడం కోసం ఫిబ్రవరి 16న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు కర్షకులు కలిసి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ కార్యదర్శి మంగ వీరయ్య, సీఐటీయూ నాయకులు జోగు ప్రకాష్, రైతు సంఘం నాయకులు రామవత్ మీట్యా నాయక్, బూడిద ప్రశాంత్, బ్లెస్సింగ్ టన్, శివ రాములు, వెంకటేష్, మల్లేష్, రాజ్, రాణి, ఉపేందర్, మునీర్, లింగం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపి మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



బీజేపి మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక, కర్షక ఐక్య మండల సదస్సు సీఐటీయూ మండల కార్యదర్శి కొడపాక యాకయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్రంలో పదేండ్లుగా అధికారంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రవాణా రంగంలో రైల్వే, రోడ్లు, విమానాలు, సహజవాయువులైన బొగ్గు, మైనింగ్, ఓడరేవులు, ఎల్ఐసి, టెలికాం వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూనే రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తే, రైతంగమంతా ఏకమై ఢిల్లీ కేంద్రంగా చారిత్రాత్మక పోరాట ఫలితంగా మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి తెచ్చామన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ 47 కార్మిక చట్టాలు, 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు పని దొరకాలనే ఉద్దేశంతోసాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్లో నిధులు నిధులను తగ్గిస్తూ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని, 100 రోజుల నుంచి 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. నాటి నుంచి క్షేత్ర సహాయకులుగా నిబద్దతతో పని చేస్తున్న వారిని క్రమబద్దీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు మారపాక మధుబాబు, జిల్లా కమిటీ సభ్యులు పోలాస కిష్టయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమార్, ప్రజా సంఘాల నాయకులు గుర్రం వెంకటనర్సు, గుర్రం లాజర్, శాతపురం రవి, వెలిశాల చిన్నరాజు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



30 కింటాళ్ల పీడీఎఫ్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-కొడకండ్ల

నిరుపేదలకు అందాల్సిన ప్రజా పంపిణీ 30 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన సంఘటన మంగళవారం రాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెట్రోలింగ్‌లో భాగంగా తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో గుమ్ములబండ నుండి 30 కింటల బియ్యం బొలేరే వాహనంలో తరలిస్తుండగా పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. నిందితులు ధారావత్ మొగిలి, మూదావత్ నరేష్, మాలోత్ రాజేందర్, మాలోత్ నందియా, గుగులోతు రాజులపై కేసు నమోదు చేసి బొలోరోను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా ప్రజా పంపిణీ సంబంధించిన బియ్యాన్ని తప్పుదో పట్టిస్తే కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ రమేష్, కానిస్టేబుల్ రఘుపతి, కనక స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంతకం ఫోర్జరీ పై ఫిర్యాదు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన ఆవుల ఎల్లమ్మ గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామ పంచాయతీ నిధులు విడుదల కోసం సర్పంచ్, ఉపసర్పంచ్ అయిన నా సంతకం ఫోర్జరీ చేశారని ఆమె ఆరోపించారు. బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ పర్మార్ కుమార్, డిపిఓ రంగాచారి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు అవకతవకలు జరిగాయని ఫోర్జరీ సంతకం పై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్య తెలుసుకోవాలని ఆమె కోరారు. ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మతో పాటు సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల ఎంపిటిసి గుగ్గిళ్ళ నర్సయ్య పాల్గొన్నారు.





26న చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన, చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ ఈనెల 26న జరుగుతుందని, రజక శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేతుల మీదుగా కరపత్రావిష్కరణ చేశారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సాగాలని కడియం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కనపల్లి అంజయ్య, రజక సంఘం నాయకులు సత్తయ్య, వెంకటయ్య, నాగరాజు, రాజు, తాటికొండ సంపత్, ఎల్లయ్య, అనిల్, రవి పాల్గొన్నారు.



డీసీసీబీ సేవలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డీసీసీబీ బ్యాంకు సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని నోడల్ అధికారి కోటేశ్వర రావు అన్నారు. బుధవారం చిల్పూర్ మండలం ఫతేపూర్, గార్లగడ్డ తండా, లునావత్ తండాల్లో గ్రామీణ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను బ్యాంకు మేనేజర్ మహబూబ్ బీతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు అనేక ఆర్థిక సేవలను అందుబాటులో ఉంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ క్రిష్ణ కాంత్, సీఈఓ మగ్ధుం అలీ, సిబ్బంది మతిన్‌అలీ, రాంప్రసాద్, ఏ.సాయి, వెంకటేష్, పాల్గొన్నారు.



యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్‌లో అఖిల భారత యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం యాదవ సంఘం విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తోటకూరి పాండుకృష్ణ యాదవ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పాలకుర్తి నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు ఎల్లబోయిన గిరి యాదవ్‌లు పాల్గొని మాట్లాడారు. యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని రాజకీయంగా బలోపేతం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడిగేల హనుమంతు కాసాని సత్తయ్య, జక్కుల గంగరాజు, పులిగిళ్ల సారయ్య, పులిగిళ్ల వెంకన్న, దూదిమెట్ల సోమలింగం, తోటకూరి రమేష్, మహేష్ వెంకన్న, కాసాని రాజు, యాకస్వామి, మహేష్, దామోదర్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



బాలికలు అన్ని రంగాల్లో ఎదగాలి : హెచ్ఎం

నవతెలంగాణ-లింగాలఘనపురం

బాలికలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు మారోజు మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగాలని, బాలికలు విద్యావంతురాలు అయినప్పుడే మహిళా సాధికారిత సాధించబడుతుందన్నారు. ఆడపిల్ల అన్ని రంగాల్లో అగ్రభాగంలో ఉన్నప్పటికిని అనేక వివక్షతలను ఎదుర్కొంటుందని వీటిని రూపుమాపడానికి తల్లిదండ్రులతో పాటు మనందరం బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎం.పద్మ, ఎల్.పద్మజ, ఆర్.సుమతి, కే.రాములు తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎల్లయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారునిగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని బుధవారం హైదరాబాదులోని అతనిని వాసంలో స్టేషన్‌ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించినట్లు ఎల్లయ్య తెలిపారు.

సేవాలాల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దుబ్బ తండా ఎస్సీ గ్రామపంచాయతీ శివారు కేవుల తండాకు చెందిన బానోతు జముకు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో సంత్ సేవాలాల్ మహారాజ్ ధర్మం పరిరక్షణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు భానోతు మహేందర్ నాయక్ మాట్లాడుతూ పేదగిరిజన కుటుంబాలకు సేవలాల్ ట్రస్టు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుగులోత్ వీరేష్ నాయక్, జాటోత్ రాహుల్ నాయక్, భూక్యా వెంకట్ నాయక్, లకావత్ వెంకట్ నాయక్, లకావత్ నాగరాజు నాయక్, కునుసోత్ విజయ్ నాయక్, సర్పంచ్ బుభూక్యా యాకుబ్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, బానోత్ శంకర్ నాయక్, బానోత్ వెంకటి, భూక్యా కిషన్, హవవత్ నరేష్, భూక్యా రవి, గుగులోత్ రాములు తదితరులు పాల్గొన్నారు.





మేడారం జాతర పనులన్నీ నాసిరకం

- అంచనాలు పెంచి అందినకాడికి దోపిడీ చేస్తున్న వైనం
- ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-తాడ్వాయి

ఫిబ్రవరిలో జగిగే మేడారం జాతరలో జరిగే అభివృద్ధి పనులన్నీ నాసిరకంగా నిర్వహించి అంచనాలను మించి నిధులను అందిన కాడికి దోచుకుంటున్నారని ములుగు జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఆరోపించారు. బుధవారం మండలంలోని మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మేడారం జాతర పేరుతో గత ప్రభుత్వాన్ని నిందించిన మంత్రి సీతక్క ఈ రోజు ప్రభుత్వంలోకి రాగానే అదే జాతరను పట్టించుకోకుండా వదిలేయడం దారుణమన్నారు. సుమారు కోటి మందికి పైగా హాజరయ్యే మేడారం జాతర పనులలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం శోచనీయమన్నారు. ఊరట్టం నుండి కాల్వపల్లికి వెళ్లే మట్టి రోడ్డు పోసిన 10 రోజులకే దుమ్ముతో అధ్వానంగా తయారైందన్నారు. 25లక్షలతో పనులు ప్రారంభించిన మేడారం-కొండాయి-ఊరట్టం రోడ్డు పగుళ్లు, కంకర తేలి భక్తులకు అసౌకర్యం మారిందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే జాతర మొదలయ్యే నాటికి భక్తులకు తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు. పస్రా నుండి లింగాల వెళ్లే రోడ్డు మధ్యలో దాదాపుగా 10కిలోమీటర్ల మేర కంకర పోసి కాంట్రాక్టర్ వదిలేశాడని రవాణాకు ఇబ్బందులు ఎదురైన యాక్సిడెంట్ జరిగినాఅధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పనులపై క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేసి అవినీతికి పాల్పడిన అధికారులు సస్పెండ్ చేయాలని, గుత్తేదారులయితే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గొంది వాణిశ్రీ, మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దండుగల మల్లయ్య, మేడారం సర్పంచ్ చిడం బాబూరావు, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, మండల మహిళ అధ్యక్షురాలు సోమా నాగమ్మ, మాజీ ఎంపీటీసీ సోలం వెంకటేశ్వర్లు, మీడియా ఇంచార్జ్ కోట సురేష్, జీడీ బాబు పాల్గొన్నారు.

దోచుకుని దాచుకున్నది ఎవరో తెలిసే ప్రజలు గుణపాఠం చెప్పారు

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు



బీఆర్ఎస్ నాయకులు ఓటమిని తట్టుకోలేక మతిభ్రమించి మాట్లాడుతున్నారని, కమిషన్ల కోసం కక్కుర్తిపడి నాణ్యత లేని పనులు చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని, దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు నెర్రలు పడడమే అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ గత ప్రభుత్వం యొక్క పనితీరును విమర్శించారు. గత ప్రభుత్వంలో వరదల వల్ల నష్ట పోయిన రోడ్లను, వంతెనలను మరమ్మత్తు చేయకుండా 60కోట్లు పెట్టి ల్యాండ్ క్రూజర్లు తెచ్చి పెట్టుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ప్రభుత్వం అని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మేడారం గిరిజన జాతరకు 75 కోట్ల రూపాయలు మంజూరు చేసి, అధికారుల సహాయ సహకారాలతో, కాంట్రాక్టర్లను సమన్వయపరిచి గత ప్రభుత్వంలాగా నాసి రకం పనులు చేస్తే ఉపేక్షించేది లేదని ముందే చెప్పి ప్రతి ఒక్క పనిని దగ్గరుండి నాణ్యత ప్రమాణాలతో పని చేస్తున్నామన్నారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే వారికి ప్రజలే ఓట్లతో బుద్ధి చెప్పారని, అధికారం దూరమయ్యే సరికి కొందరి నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైన బురద జల్లే కార్యక్రమాలు బీఆర్ఎస్ నాయకులు మానుకుని, ప్రజలకు మంచి పనులు చేయాలని, ప్రజల కష్టాల్లో తోడుగా ఉండాలన్నారు.



వనదేవతలను దర్శించుకున్న పార్థసారథి

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలోని సమ్మక్క, సారలమ్మ దేవతలను బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల రిటైర్డ్ కమిషనర్ సి.పార్థసారథి సకుటుంబ సమేతంగా బంధుమిత్రులతో దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. అనంతరం పూజారులు, ఎండోమెంట్ అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించి ప్రసాదం అందించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీజ, తహసిల్దార్ తోట రవీందర్, ఈవో రాజేంద్రం, పూజారులు సిద్ధబోయిన అరుణ్, కొక్కెర పూర్ణచందర్, రానా రమేష్ మునేందర్ కొక్కెర రమేష్, ఎండోమెంట్ సిబ్బంది జ్ఞానేశ్వర్, మధు, ఆర్ఐ సునీల్, ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య పాల్గొన్నారు.

కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖలో నమోదైన కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ పై బుధవారం మహబూబాబాద్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో వర్క్‌షాప్ నిర్వహించినట్టు జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఓ.రమేష్, కాలేజి ప్రిన్సిపాల్ డి.రాజు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం 41రకాల కంప్యూటర్ కోర్సులను యాప్ ద్వారా ఆన్లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పిస్తుందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశలు మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం 180 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్చార్జి డి.ప్రకాష్, ప్రాజెక్ట్ లీడ్స్ దాసరి రాజేంద్ర, మండవ వంశీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-నెల్లికుదురు



సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడిగా మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని నియమించడం పట్ల నెల్లికుదురు మండల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాదులోని వేం నరేందర్ రెడ్డి స్వగృహంలో శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ప్రాంతం నుండి సీఎం ప్రభుత్వ సలహాదారుడిగా వేం నరేందర్ రెడ్డి నియామకం కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు రావుల సతీష్, సారంపల్లి వెంకటరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా నాయకుడు కాసం రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి, పెరుమాండ్ల మల్లేశం, ఆకుతోట సతీష్ సాయిలు పాల్గొన్నారు.

ఒక్కొక్కరు 20 మంది కార్యకర్తలను తయారు చేయాలి

- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు



ప్రతీ ఒక్క కార్యకర్త 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలను తయారు చేసే విధంగా సన్నద్ధం కావాలని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాం రెడ్డి నివాసంలో ఉగ్గంపల్లి గ్రామం నుండి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వచ్చిన ధర్మసోత్ మేగ్య, ధర్మసోత్ లక్ పతి, జక్కుల మురళి, దాసరి రాజు, వెంకన్న, యాకయ్య, అజయ్, రామ్మూర్తి, అనిల్, శ్రావణ్‌తో 50 మందికి కాంగ్రెస్ కండువాప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారుగా 40 సంవత్సరాలు రెడ్యానాయక్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారన్నారు. కేవలం తన ఆస్తులను కాపాడుకోవడం కోసం కొంతమందిని పెంచి పోషించి అక్రమ వ్యాపారాలతో దండిగాదండుకున్నారన్నారు. రానున్న పార్లమెంట్, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యతతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్టారెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, కిరణ్, మోహన్, యూత్ మండల అధ్యక్షులు వెంకన్న, జీవన్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



కురవి మండలంలో ఉన్నటువంటి ఎస్సీ బాలికల వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ సునీల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న భవనం సొంత భవనం కాకపోవడం వలన సౌకర్యాలు సరిగ్గా లేవన్నారు. దానితో పాటు ఆ భవనం శిధిలావస్థలో ఉందన్నారు. కురవి మండలంలో ఉన్న ఏకైక సంక్షేమ హాస్టల్ సరిగ్గా ఉంచడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, భవిష్యత్తులో విద్యార్థులకు ఏలాంటి హాని కలిగిన అధికారులే బాధ్యులు అవుతారన్నారు. జిల్లా కలెకర్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ స్పందించి తక్షణమే నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరేందర్, మురళి, ఉపాధ్యక్షుడు గణేష్, నాయకులు జశ్వంత్, మహేష్, నవీన్, వినయ్, ప్రణీత్ పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడిగా శేఖర్

నవతెలంగాణ-పెద్దవంగర



యూటీఎఫ్ మండల నూతన అధ్యక్షుడిగా గుర్రం శేఖర్ మూడోసారి ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో బుధవారం జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా చంద్రగిరి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా తాళ్లూరి రాయలు, గంగారపు స్రవంతి, కోశాధికారిగా అలువాల అజయ్ కుమార్, కార్యదర్శులుగా కొయ్యడ సదయ్య, కాసమల్ల సైదమ్మ, జాలిగామ మాధవి, జిల్లా బాధ్యులుగా కోట జనార్ధన్, మాటేటి రవికుమార్, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ గా దర్మారపు రమేష్ ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ..ఉపాధ్యాయ సమస్యలపై ఐక్యపోరాటం చేస్తామన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో టీఎస్ యూటీఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందన్నారు. సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ప్రవీణ్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫోర్ లీడర్, వడ్డెకొత్తపల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట తొర్రూరు మాజీ సర్పంచ్ చాపల బాపురెడ్డి ఉన్నారు.

డీఎస్సీకి ముందు టెట్ పరీక్ష నిర్వహించాలి

- అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించే ముందు టెట్ పరీక్షలు నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పవన్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక అతిథి గృహంలో టెట్ అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో సెప్టెంబర్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలో 84శాతం మంది అంటే దాదాపుగా 3లక్షల మంది అభ్యర్థులు టెట్‌లో అర్హత సాధించలేకపోయారని, కారణం టెట్ పరీక్షకి కేవలం 45 రోజుల సమయం ఇవ్వడం వలన అర్హత సాధించలేకపోయారన్నారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి 2 సార్లు టెట్ పరీక్ష నిర్వహించాలి, గతంలో టెట్ పరీక్ష నిర్వహించి 6 నెలలు కావొస్తుందని, కావున 3లక్షల మంది టెట్ అభ్యర్థుల జీవితాలను వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరోసారి టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేని పక్షంలో 3లక్షల మంది టెట్ అభ్యర్థులతో తొర్రూరులో ఆమరణ నిరాహార దీక్షకి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని పవన్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్య కమంలో టెట్ అభ్యర్థులు బలుగుల ఉపేందర్, తండ సురేష్,యుగేందర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, మహేందర్, రాంబాబు, అంబేద్కర్ యువజన సంఘం తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు మంద గణేష్, డివిజన్ కార్యదర్శి గూడెల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్, టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రావుల బుచ్చయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీపీయూఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దండగుడి సురేష్, కోడూరు మధుసూదన్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీపీయూఎస్ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ గుజరాతి శివకుమార్, రంజిత్, ఉపాధ్యాయులు జోగు వెంకన్న, అంజయ్య, షకీబ్ పాషా, గౌరీశంకర్,హైమ, కరుణ, ప్రదీప్, రవికుమార్ పాల్గొన్నారు.



విద్యతోనే విలువలు పెరుగుతాయి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



సమాజంలో గౌరవం పొందాలన్న, వ్యక్తిత్వ వికాసం వికసించాలన్న విద్యతోనే సాధ్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ తెలిపారు. బుధవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ప్రపంచ బాలికల దినోత్సవం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాల శాతాన్ని పెంపొందించుటకై జిల్లా వ్యాప్త ప్రేరణ కార్యక్రమాన్ని, సంబంధిత కరపత్రాలు పోస్టర్లు బ్యానర్‌ను ఆవిష్కరించారు. చిన్నారులు చేసిన నృత్యాలు, తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు ఆలపించిన గీతాలు విద్యార్థులను ఆలోచింపచేసాయి. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యనభ్యసించడం ద్వారానే వ్యక్తిత్వం వికసిస్తుందని, ఉన్నతంగా రాణించగలుగుతారన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నానాటికి పెరుగుతున్న దశలో విద్యార్థులు కూడా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యతోనే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, క్రమశిక్షణ పట్టుదలతోడైతే విజయం సాధించగలమన్న ఆత్మ ధైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాల్య వివాహాలు కూడా అంతరించిపోతాయని మహిళలందరూ వ్యక్తిత్వ వికాసంతో విలసిల్లుతూ సమాజంలో వెలుగొందుతారన్నారు. ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని గ్రహించాలన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించే ఉచిత ప్రేరణ సదస్సులను ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుటకు సదస్సులు సైకాలజిస్ట సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు 9989310141 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, డిప్యూటీ సీఈఓ నర్మద, సిడిపిఓ శిరీష, సఖి సెంటర్ నిర్వాహకురాలు శ్రావణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, వి.ఏలియా, జిసిడిఓ విజయ్ కుమారి, డిఎంహెచ్వో డాక్టర్ అంబరీష, విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అధికారుల ఇష్టారాజ్యం ఆపాలి

- ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీలో కౌన్సిలర్ల అనుమతి లేకుండానే ఇష్టం వచ్చిన రీతిలో ఇంటి పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారుల ఇష్టారాజ్యంవ్యవహరిస్తున్నారని వెంటనే ఆపాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ గుగులోతు సింధూర రవి నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రామచంద్రనాయక్ పాల్గొన్నారు. ఇంటి పర్మిషన్ల పేరుతో అధికారులు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారని కౌన్సిలర్లు సమావేశంలో ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఓ వ్యాపారి ఇల్లు నిర్మాణానికి పర్మిషన్ కోరగా పర్మిషన్ ఇయ్యకుండా రోజులు గడిపారని కోఆప్షన్ సభ్యులు ఉప్పల నాగేశ్వరరావు సభలో ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన రామచంద్రనాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై పట్టణ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్నారని దానిపై విచారిస్తామని సభ్యులకు వివరించారు. అంతేగాక డివైడర్లపై పెంచిన కొనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ప్రాణ వాయుకు ప్రమాదంగా పొంచి ఉన్న చెట్లకు లక్షల ఖర్చు పెట్టడం సరైనది కాదన్నారు. వాటిని తొలగించాలని సుప్రీం కోర్టు ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను పట్టణ శివారులోకి తరలించాలని చైర్మన్‌కు సూచించారు. డంపింగ్ యార్డ్ పక్కన కాలనీలు విద్యాసంస్థలు ఉన్న నేపథ్యంలో వాటి నుండి అభ్యంతరాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఎస్‌డిఎఫ్ నిధులు కింద మంజూరైన 25 కోట్ల రూపాయల పనులను కొనసాగించాలని చైర్మన్ సింధూర ఎమ్మెల్యేను కోరగా టెండర్ వేసిన పనులు ఒక్కటి కూడా పెండింగ్ ఉంచమని,ప్రస్తుతం అది హోల్డ్‌లో ఉన్నట్టు ఎమ్మెల్యే సభ్యులకి వివరించారు. హరితహారం మొక్కలకు రక్షణ కల్పించలన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను కొనసాగిద్దాం మాని కాస్తా సమయం తీసుకుని,100 పడకల ఆసుపత్రి నిర్మాణం గురుంచి సంబంధిత శాఖ అధికారులతో పెద్దలలో చర్చించాను అన్నారు. తప్పక నిర్మాణం జరిగేలా కృషి చేస్తానుఅన్ని వార్డులలో ముఖ్యంగా తండాల్లో మున్సిపల్ వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నీటి సరఫరా, డ్రైనేజీ, లైటింగ్, దోమల నివారణ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో శ్రద్ధ వహించాలన్నారు. పట్టణ కేంద్రంలోని రామ విలాస్ సందులో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, తాహసీల్దార్ డీ.సైదులు, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రశాంత్, మిషన్ భగీరథ ఏఇ నామా రాకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, ఉప్పల నాగేశ్వరరావు, సుజాత వెంకన్న, స్రవంతి భద్రయ్య, లలిత వెంకటేశ్వర్లు, కౌసల్య గణేష్, ఊరుగొండ శ్రీనివాస్, బాదావత్ శ్రీనివాస్, ఎడెల్లి పరుశురాములు, భయ బిక్షం, బోడ కిషన్, హతి రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల నిరసన...

మున్సిపల్ సమావేశానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరు కాగా, న్యూస్ కవరేజ్ కోసం వెళ్ళిన జర్నలిస్టులను అనుమతి లేదని మున్సిపల్ శాఖ అధికారులు అడ్డుకోవడంతో మున్సిపల్ శాఖ అధికారులపై జర్నలిస్టులు తీవ్రంగా మండిపడ్డారు. సమావేశం హాలు ముందు కొద్దిసేపు నిరసన తెలుపుతూ ఆందోళన చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రగతి భవన్‌కే అనుమతి ఉంది, జర్నలిస్టులను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించగా గతంలోనూ జీవో ఉందని అధికారులు చెప్పారు. ఆ జీవోలను రద్దు అయినాయి కొత్త ప్రభుత్వం వచ్చిందనీ చెప్పడంతో అనుమతినిచ్చారు.



ములుగు జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

- జిల్లా పరిషత్ చైర్పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బడే నాగజ్యోతి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు జిల్లా ప్రణాళిక తయారీ కోసం సన్నాహక సమావేశం జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు ఇతర లైన్ డిపార్మెంట్ జిల్లా అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీజ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ములుగు హాజరయ్యారు. సభ్యులు, అడిషనల్ కలెక్టర్ మొదట జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ప్రసూన రాణి, ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్ ములుగు సభ్యులకు అవగాహన కల్పించారు. అడిషనల్ కలెక్టర్ ములుగు ఎంపీడీవోలను ప్రతి మండలంలో రెండు గ్రామ పంచాయతీలు ఎంపిక చేసుకొని మాడల్ విలేజ్లుగా అభివృద్ధి చేయడానికి కృసి చేయాలని సూచించారు. చైర్పర్సన్ నిధులతో తన శాయశక్తుల జిల్లా అభివృద్ధికితో డ్పడుతానని, అధికారులు కూడా సహకరించాలని కోరారు.



ఆర్బీఎస్కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-ములుగు

ఆర్బిఎస్కే ములుగు జిల్లా వారి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బాల బాలికల్లో రక్తహీనతపై వైద్య శిబిరాన్ని వరంగల్ రీజినల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్.విద్యారాణి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఆర్బిఎస్కే వైద్య అధికారి డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో పాఠశాలలో గల విద్యార్థులను పరీక్షించి రక్త హీనత గల విద్యార్థులకు పౌష్టిక ఆహారం పై సూచనలు ఇస్తూ వారికి సరైనటువంటి మందులను అందజేసి తగు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరంలో పాఠశాల డాక్టర్ ఆంజనేయులు, ఫార్మసిస్టు మాధురి, ఏఎన్ఎం సుభాషిని, ప్రిన్సిపాల్ జె.యాదగిరి, వైస్ ప్రిన్సిపాల్ టి.పిచ్చి రెడ్డి, విజెపీ జె. శ్రీధర్ రావు, పి.రామ్‌రెడ్డి, ఆర్.సత్యం, పిడివి రవి మొదలైన వారు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం : డీఎఫ్‌వో రాహుల్

నవతెలంగాణ-ములుగు



వన్యప్రాణులను వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్ బుధవారం తెలిపారు. ములుగు అటవీ అధికారుల సమావేశ మందిరంలో బుధవారం వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ ట్రస్ట్‌పై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ ములుగు ఫారెస్ట్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో అడవి వేటగాళ్ల సంచారంపై అటవీ దళారులు గట్టి నిఘా పెట్టాలన్నారు. వేటగాళ్ల క్రిమినల్ సెక్షన్‌లపై చర్చలు జరిపామని, నేరస్థులకు ఎలాంటి సెక్షన్లు వర్తించవచ్చో సమీక్షించామని డీఎఫ్‌వో తెలిపారు. ములుగు, వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి ఫారెస్ట్ డివిజన్లలో వేట నిర్మూలన, వన్యప్రాణులు, అడవుల్లోని జీవ వైవిధ్యాన్ని పరిరక్షించే కీలక సమావేశంలో పాల్గొన్నట్లు డీఎఫ్‌వో తెలిపారు. మేడారం అడవుల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్, పాలిథిన్ పదార్థాలను శుభ్రం చేయాలని సమావేశంలో చర్చించారు. సెమినార్‌లో ఎఫ్ఆర్‌వోలు బాలరాజు, ఎండీ షకీల్, శిరీష, శీతల్, డోలి శంకర్ సబ్‌డీఎఫ్‌వో, డీడీ రేంజ్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, పాల్గొన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం

- స్థల పరిశీలన చేసిన గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్

నవతెలంగాణ-ములుగు

గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ తెలిపారు. బుధవారం డిప్యూటీ రిజిస్ట్రార్ (ఎస్టేట్) అభిషేక్ కుమార్, రిజిస్టర్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ దేవీప్రష్ నిగమ్‌లతో కలిసి జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం ఎదురుగా కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్ జిల్లా కేంద్రంలో దేశంలోనే ప్రతిష్టాత్మకమైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు హైదరాబాద్ నుండి విచ్చేసిన కార్యదర్శి, రిజిస్ట్రార్‌లకు మ్యాప్‌తో వివరాలను వివరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలంలోని ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ జాకారంలో తరగతులను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, ఆర్డిఓ కే.సత్యపాల్ రెడ్డి, ఏఈ సిపిడబ్ల్యూడి జె.నవీన్, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, సర్వేయర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







ఇండ్లు ధ్వంసం కాకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- తహసీల్దార్, ఎంపీడీవోలకు బాధితుల వినతి

నవతెలంగాణ-గార్ల

డోర్నకల్-గార్ల మార్గ మధ్యలో రైల్వే గేటు వద్ద నిర్మాణం చేపడుతున్న ఆర్‌వోబి రోడ్డు నిర్మాణం సమీపంలోని ఇండ్లు, ఇండ్ల స్థలాలు ధ్వంసం కాకుండా మరో మార్గం గుండా పనులు చేపట్టాలని గుంటి శ్రీను, బానోత్ లాలులు కోరారు .రైల్వే బ్రిడ్జి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు చేపట్టనున్న రోడ్డు పనుల సర్వే ను ఆపాలని కోరుతూ బుద్దారం తండా భూ నిర్వసీత బాధితులు తహశీల్దారు స్వాతి బిందు, ఎంపిడివో రవీందర్‌లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్దారం తండా సమీపంలో పేద గిరిజన కుటుంబాలకు చెందిన మేము గత 5 సంవత్సరాల క్రితం ఇండ్ల స్థలాలు కొనుక్కొని నివాసం ఉంటున్నామని ఇప్పుడు రైల్వే బ్రిడ్జికి అనుసంధానంగా రోడ్డు నిర్మాణంకు ఇటివల సర్వే చేశారని ఈ ప్రాంతం గుండా నిర్మాణం చేపడితే ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోయి దిక్కులేని వారమవుతాం అని మొరపెట్టుకున్నారు. గతంలో వ్యవసాయ భూముల మీద నుండి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సర్వే చేపట్టారని సంబంధిత భూ యజమానుల ఒత్తిడికి తలొగ్గి పాత సర్వే ప్రకారం కాకుండా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోల్పోయే విధంగా నిర్మాణం చేపట్టేందుకు సర్వేలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారుల గతంలో సర్వే చేసిన ప్రకారం రోడ్డు పనులు చేపట్టి మా ఇండ్లను ధ్వంసం చేయకుండా కాపాడాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో బాధితులు జి.పద్మ, యం.అలివేలు, యం.లచ్చయ్య, యం.నాగేశ్వరరావు, యేసు, కోటమ్మ, బాసు తదితరులు పాల్గొన్నారు.



టీపీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నెల్లికుదురు

ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మంలో జరిగే తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని మండల బాధ్యులు జీ.బాలు పిలుపు నిచ్చారు. బుధవారం విద్య వైజ్ఞానిక మహాసభల పోస్టర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రైవేటీకరణను బలోపేతం చేస్తూ, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక తత్వం, ఫెడరలిజం లాంటి రాజ్యాంగ లక్షణాలకు తిలోదకాలు ఇచ్చేలా ఉందని, ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యారంగంలో సమస్యలు ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. విద్యారంగంలో చోటు చేసుకుంటున్న మార్పుల అవగాహ కొరకు విద్యా మహాసభలు దోహదపడతాయన్నారు. ఈ సమావేశంలో మండల సబ్ కమిటీ సభ్యులు సంగ శ్రీనివాస్, జీ.ఉదయ్ కిరణ్, ఎం.రవి, కే.బిక్షపతి, దయాకర్, పరంకుశ చారి, శ్రీనివాస్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుతున్న ఎస్ఐ చల్ల రాజు

- బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-ములుగు



మండల కేంద్రంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన పొన్నం సారక్కను తన అన్న పొన్నం సమ్మయ్య ఆస్తికోసం గొడ్డలితో దాడి చేసి గాయపరిచిన సంఘటన తెలిసిందే. కాగా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు బుధవారం ఆరెపల్లి ఎస్ఎస్ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సారక్కను పరామర్శించారు. సారక్క ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడంతో పాటు మెరుగైన వైద్యం కోసం యజమాన్యంతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎస్సై రాజు తీసుకుంటున్న ప్రత్యేక చొరవకు స్పందించిన యజమాన్యం సారక్కకు ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులను సైతం కలిసి అధైర్య పడకండి అంటూ భరోసా ఇవ్వడంతోపాటు వైద్య ఖర్చు నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయాన్ని సైతం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వృత్తిరీత్యా ఎంతో బిజీగా ఉండే పోలీసులు సైతం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి అండగా నిలుస్తున్న తీరును ప్రజలు అభినందిస్తున్నారు. దాడికి కారణమైన పొన్నం సమ్మయ్య, పొన్నం ఇందిరాలను రిమాండ్ చేసి జైలుకు పంపించిన తీరు సైతం అభినందనీయమని పలువురు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛమేడారం

నవతెలంగాణ-గోవిందరావుపేట



తెలంగాణ మహా కుంభమేళా మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ములుగు జిల్లా అటవీ శాఖ అధికారులతో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పస్రా వన్యప్రాణి క్షేత విభాగం అధికారి శిరీష తెలిపారు. స్వచ్ఛ మేడారం కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం శిరీష మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులు తీసుకొచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి పారేసే దిశగా మేము మా ప్రయత్నాలు చేస్తున్నామని, 163 జాతీయ రహదారి వెంట ఈ కార్యక్రమాన్ని స్థానిక ఫారెస్ట్ అధికారులు మొదలు పెట్టారని, ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి స్వచ్ఛ మేడారంగా చేయాలన్న ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఆమె అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు సందీప్, నర్సయ్య శివ, ప్రసాద్, బీట్ ఆఫీసర్లు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో (2024-25) విద్యా సంవత్సరంనకు 6వ తరగతిలో 100 సీట్లకి, ఏడు నుండి పదవ తరగతి వరకు గల ఖాళీ సీట్లకు ఫిబ్రవరి 22 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుమన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు రెండు జతల యూనిఫామ్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

నవ తెలంగాణ గణపురం

ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని లక్ష్యం చంద్రయ్య గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా అందేలా కృషి చేస్తానన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గాజర్ల అశోక్ ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, సర్పంచులు పొట్ల నగేష్, మాదం మమతా సుధాకర్ , విజయ , అశోక్ రెడ్డి, గండ్ర ఆగం రావు, ఆలూరి కుమారస్వామి, తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, ఎంపీటీసీ సుధర్మ మలహల్రావు, సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు



నవతెలంగాణ-మహదేవపూర్

ఎనిమియా ముక్త తెలంగాణ ప్రోగ్రాంలో భాగంగా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న (8-12) విద్యార్థినులకు హిమోగ్లోబిన్ టెస్టులు, ఆర్‌బియస్‌కె టీం కలిసి నిర్వహిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుస్మిత తెలిపారు. బుధవారం కేజీబీవిలో మందులు పంపిణీ చేశామన్నారు.కార్యక్రమంలో డాక్టర్లు రవి, దీప్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్‌లో బీఎల్ఏల సమావేశం

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం 25న గురువారం హైదరాబాద్‌లో జరిగే బిఎల్ఏల సమావేశాన్ని విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు మండల పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ యూత్ అధ్యక్షులు అశోక్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు ఎల్ రాజబాబు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-గణపురం



మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మామిడి పవన్ (34) ద్విచక్ర వాహనంపై నుండి పడి బుధవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై మచ్చ సాంబమూర్తి కథనం ప్రకారం.. పవన్ ఓసి త్రీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ నెల 16న ఓసి త్రీలో పనులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా ఓసి త్రీలో ఉన్న గుంతల్లో పడి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడి నుండి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వారం రోజులుగా ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుని మామ పాశం సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య నిరోషా ఉన్నారు.

ఆర్యవైశ్య యువజన సంఘం మండల కమిటీ



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీ ని బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిటికేసి శ్రీనివాస్ , ఉపాధ్యక్షుడిగా నర్సిన కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ముక్తి మనోజ్ , సంయుక్త కార్యదర్శిగా కలికోట మహేష్ కుమార్, కోశాధికారిగా ఇమ్మడి జగదీశ్వర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న గిరిజన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏ.శరత్ దర్శించుకున్నారు. వారికి అర్చకులు రాజగోపురం నుండి మర్యాద పూర్వక స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన అంబటిపల్లి సూరమ్మ గుండెపోటుతో బుధవారం మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం వైస్ ఎంపీపీ విడుదినేని అశోక్, సర్పంచ్ గండ్ర ఆగమరావు , వార్డు సభ్యుడు కొవ్వూరి భద్రయ్య, గండ్ర మాధవరావు, పోలుసాని రామారావు, మల్లేవేణ రవి,మాల భద్రయ్య, కొవ్వూరి కనకయ్య, బిక్కినేని బాబురావు, పరామర్శించారు.

పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన ఫలితాలు

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తామని, ఆ దిశగా మండల స్థాయిలో అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, హాస్టళ్లు, ఆసుపత్రులను తనిఖీ చేసి వాటి పనితీరు మెలుగుపర్చాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన ఫలితాల సాధనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ ద్వారా మెరుగైన ఫలితాల సాధన దిశగా అడుగులు వేయడం జరుగుతుందన్నారు. ప్రతి వారం జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ , ప్రభుత్వ హాస్టల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో, వెటర్నరీ హెల్త్ సెంటర్‌లను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలన్నారు. జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తహసిల్దారులు , మండల పంచాయతీ అధికారులు, ఏపిఓలు, ఏపిఎం, ఎంఏఓలు, ఐకేపి సిసి, ఎఈఓ, పంచాయతి కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు మొదలగు సిబ్బంది ద్వారా తనిఖీలు నిర్వహించి పనితీరు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 644 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయని, వీటికి కుర్చీలు, గుడ్లు పెట్టుకునేందుకు ర్యాంకులు అందించామని కలెక్టర్ తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల తనిఖీ సమయంలో తల్లి బిడ్డల ఆరోగ్య అంశాలు, పౌష్టికాహారం పంపిణీ అంశాలను పరిశీలించాలని సూచించారు. పాఠశాలల తనిఖీ చేసే సమయంలో ఉపాధ్యాయులు సకాలంలో హాజరవుతున్నారు లేదో , మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలించాలని అన్నారు. హాస్టల్లో రెసిడెన్షియల్ పాఠశాలలో అందించే భోజనం ఏర్పాట్లు అక్కడ విద్యార్థులకు ఉన్న వసతులు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే కలెక్టరేట్ వద్ద ఉన్న నిధుల నుంచి మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. రేగొండ, ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంచి పేరు సాధించాయని, ప్రైవేట్ కార్పొరేట్ దీటుగా వాటిని మనం అభివృద్ధి చేసుకున్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సబ్ సెంటర్లను పరిశీలించే సమయంలో వైద్యం



కోసం వస్తున్న రోగుల సంఖ్య వారికి అందిస్తున్న సేవలను పరిశీలించాలని, అదేవిధంగా గ్రామాలలో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే రోగుల సంఖ్య పరిశీలించాలని ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రజలు ఎందుకు వెళ్తున్నారో అంచనాకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని, భవన నిర్మాణ బాధ్యత తానే తీసుకుంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందిస్తుందని రెడ్ క్రాస్ సొసైటీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భవన నిర్మాణం నిమిత్తం సిడిఎఫ్ నిధుల నుండ రూ. పది లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అవసరమైన పక్షంలో డి ఎంఎఫ్‌టి నిధుల వినియోగము చేసైనా భవనాన్ని పూర్తి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి 10 కోట్ల నిధులు మంజూరు చేశారని, నిధులను వైద్యం కొరకు పూర్తిస్థాయిలో వినియోగిస్తానన్నారు. భూపాలపల్లి లో నాలుగు రాష్ట్రాల ప్రజలు నివసిస్తున్నారని జాతీయ రహదారి కావున ప్రమాదాలు ఎక్కువ జరుగుతుంటాయని కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి రెండు అంబులెన్సులను ఇక్కడికి తెప్పించే ఈ విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వానికి 1100 రూపాయలు చెల్లించి మెంబర్షిప్‌ను తీసుకున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ ఐదు లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్.రూ. 50,000 ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె



శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె ఎస్ కిరణ్, కోశాధికారి కుసుమ కృష్ణమోహన్ ఈసి మెంబర్ శ్రీనివాస్, సతీష్ రెడ్డి డైరెక్టర్లు బిల్ల రాజిరెడ్డి, ఎమ్మెస్ మూర్తి, ఎండి ఫెరోజ్ పంతంగి సమ్మయ్య స్థానిక కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, నాయకులు బుర్ర కొమురయ్యమధు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగుతుందని ఆర్టీసీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో భూపాలపల్లి నుండి మేడారం, భూపాలపల్లి నుండి భద్రాచలం నడిచే రెండు బస్సు సర్వీసులను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాసేపు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్ గౌడ్, పిసిసి సభ్యుడు చల్లూరి మధు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య అంబాల శ్రీనివాస్, రాజేందర్, సాంబమూర్తి, వెంబడి సురేష్ పాల్గొన్నారు.

భరోసా కేంద్రంలో ఉద్యోగాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడి



నవతెలంగాణ-భూపాలపల్లి:జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న భరోసా కేంద్రంలో సర్వీస్ రెగ్యులరైజేషన్ హక్కులు లేకుండా కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సంవత్సరం కాలవ్యవధి కొరకు ఒక కౌన్సిలర్, ఇద్దరు సపోర్ట్ పర్సన్, ఒక లీగల్ సపోర్ట్ అధికారి, ఒక రిసెప్షనిస్ట్, ఒక మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఏఎన్ఎం) నియమిస్తామన్నారు. కౌన్సిలర్ ఉద్యోగానికి ఎమ్మెస్సీ సైకాలజీ/ ఎంఏ సైకాలజీ/ ఎం.ఎస్.డబ్ల్యు ,సపోర్ట్ పర్సన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎం.ఎస్.డబ్ల్యు/ చైల్డ్ డెవలప్మెంట్ / సైకాలజీ విభాగంలో మాస్టర్స్ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. లీగల్ సపోర్ట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎల్.ఎల్.బి, ఎల్.ఎల్.యం ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం పూర్తి చేసి వుండాలన్నారు. రిసెప్షనిస్ట్ ఉద్యోగానికి గ్రాడ్యుయేట్ అయి ఉండాలి మరియు కంప్యూటర్ లిటరేట్ అయి ఉండాలి లేదా మరేదైనా అకౌంటింగ్ సాఫ్ట్వేర్ పరిజ్ఞానం ఉన్న దరఖాస్తుదారులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఏఎన్ఎం) ఉద్యోగానికి బి.ఎస్.సి. నర్సింగ్/ జిఎన్ఎం/ ఏఎన్ఎం అయి ఉండాలన్నారు. వీరికి గౌరవ వేతనం కౌన్సిలర్ ఉద్యోగానికి రూ.30వేలు, సపోర్ట్ పర్సన్ ఆఫీసర్ ఉద్యోగానికి 20 వేలు, లీగల్ సపోర్ట్ ఆఫీసర్ కు రూ.22 వేలు, రిసెప్షనిస్ట్ ఉద్యోగానికి రూ.15వేలు, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఏఎన్ఎం) ఉద్యోగానికి రూ.16వేలు చెల్లిస్తామన్నారు.నియామకం తెలంగాణ రాష్ట్ర మహిళ భద్రతా విభాగం ద్వారా జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా, ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, అనుభవం సర్టిఫికెట్స్ ను https://womensafetywing. telangana. gov.in/careers వెబ్ సైటు ద్వారా ఈ నెల 31వ తేది లోపు దరఖాస్తులు పంపించాలన్నారు. ఇతర వివరాలకు షీ టీమ్/ భరోసా సెంటర్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ 87126 58162 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

టీపీటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని మహదేవపూర్ బాలికలు మరియు బాలురు జిల్లా ఉన్నత పాఠశాలల్లో, కస్తూర్బా గాంధీ హాస్టల్లో బుధవారం తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ద్వితీయ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో జరుగు ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు, విద్యా అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత" ప్రధాన అంశంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నామని , అసమాన సమాజంలో సమానత్వ విద్య, ఫాసిజమ్ బుద్ధి జీవుల పాత్ర, మహిళల స్థితిగతులు కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం లాంటి అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కాశీం ,బుర్ర రమేష్ ,ఏ నరసింహారెడ్డి, చందన చక్రవర్తి, వేణుగోపాల్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు



పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. 317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన టీచర్లకు ప్రభుత్వం న్యాయం చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలను ప్రతి నెల చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. జగపతిరావు , జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం సతీష్ ,జిల్లా కార్యదర్శి గుడిమల్ల నరేష్ , మండల బాధ్యులు బండారి కుమారస్వామి నాయకులు లకుం భాస్కర్ పాల్గొన్నారు.

సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

నవతెలంగాణ -కోల్ బెల్ట్

75 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ అనవాయతీ ప్రకారం భూపాలపల్లి ఏరియా ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసింది. కేటీకే -1 ఇంక్లైన్ నుండి ఎండి. రాజ్ మహమ్మద్ హెడ్ ఓవర్ మెన్, కాసర్ల శ్రీనివాస్ జనరల్ మజ్దూర్, కే టికె- 5 ఇంక్లైన్ నుండి ఈర రవీందర్ హెడ్ ఓవర్ మెన్, బి. కొమరయ్య టెండాల్, కేటికే -6 ఇంక్లైన్ నుండి వద్దపల్లి భూమయ్య ట్రామర్, మోత్కూరి బాలయ్య ఫిట్టర్ హెల్పర్, కేటికే ఓసి -3 (భూగర్భ గని) నుండి గుగులోతు రాజు నాయక్ ఫోర్ మెన్(ఈ), పూరెల్ల శ్రీనివాస్ ఎస్ డి ఎల్ ఆపరేటర్, కేటికే ఓసి-2 నుండి గోపతి లచ్చులు హెడ్ ఓవర్ మెన్, జి. కుమారస్వామి ఏ సీఎం, కేటికే ఓసి -3 నుండి సొల్లేటి కృష్ణారెడ్డి జనరల్ మజ్దూర్, బొల్లేని మహేందర్ రావు ఫిట్టర్ ఎంపికయ్యారు. వీరందరికీ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిఎం చేతుల మీదుగా సన్మానం, ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు. బెస్ట్ సింగరేణియన్ గా కావటి రమేష్ సర్వేయర్ కేటీకే ఓసి -3, ఉత్తమ ఏరియా సింగరేణి అధికారిగా టీ . వెంకట్ రామ్ రెడ్డి కేటికే ఓసి -2 ప్రాజెక్ట్ ఆఫీసర్‌లు ఎంపికయ్యారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహాముత్తారం

మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామపంచాయతీ పరిధి గాజారాంపల్లి గ్రామానికి చెందిన కోడి మధునమ్మ, మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుగుణాకర్ రావు పరామర్శించారు. తెలంగాణ ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వారి దినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 25 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓలల సమ్మయ్య, కాల్నేని దేవయ్య చంద్రు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.



వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా వ్యాప్తంగా హాస్టలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మాటిక్ ఛార్జీలు విడుదల కావడం లేదన్నారు. విద్యార్థులకి మెను ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. రూమ్స్‌లో ఫ్యాన్స్, లైట్స్ సరిగా పనిచేయటం లేదన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నిర్వహించటంలో వార్డెన్లు నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల మీద పర్యవేక్షణ లేదన్నారు.జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతి పత్రం అందించిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను



పరిష్కరించాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన లు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కమలాకర్, హాస్టల్ కమిటీ సభ్యులు నరేష్, శ్రీకాంత్, రాజేష్, అభిరామ్, శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

నవతెలంగాణ-ములుగు

మండలంలోని వెంకటాపూర్ జవహర్ నగర్ ఆదర్శ పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరిస్తూ బాలురు, బాలికల మధ్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జరుపుతున్నదే ఈ ప్రత్యేక దినోత్సవం అని అన్నారు. ఈ సందర్భంగా బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కలిగిస్తూ దేశంలో బాలికలను ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్, రవీందర్, రవికుమార్, మాధవి, సంగీత, వాణి పాల్గొన్నారు.

కేజీబీవీ వాజేడు పాఠశాలలో : బాలికలు అన్ని రంగాలలో రాణించాలని జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ రమాదేవి తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవంలో బుధవారం కెజిబివి వాజేడు పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి రమాదేవి (జిసిడిఓ) హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు శారీరక ఎదుగుదలను అర్థం చేసుకుని భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలి, జీవితంలో ఎదురయ్యే సమస్యలనుఅధిగమించి, జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలి సూచించారు. బాలికలు పట్టుదలతో చదివి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, అన్ని రంగాలలో బాలికలు రాణించాలన్నారు. బాలలు తమ హక్కులకు భంగం వాటిల్లితే 1098 ఫోన్ నంబర్ సంప్రదించాలని కోరారు. అదేవిధంగా బాలికాలంతా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఏటూర్‌నాగారం ఐటిడిఏ : బాలికలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తహసీల్దార్ ఖాజామొహినొద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సమాజంలో బాలల యొక్క ప్రాముఖ్యత వారి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండడానికి కావలసిన చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో ఉన్నటువంటి హక్కులను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మల్లయ్య మాట్లాడుతూ బాలికలు రక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలన్నారు. బాలికలను చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మడి అరుణ,టీచర్లు పాల్గొన్నారు.



మంగపేట : చదువుల్లో ప్రోత్సహిస్తూ, విద్యను అందిస్తూ బాలికా చైతన్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ నరేష్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని తిమ్మంపేట జెడ్పి పాఠశాలలో బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం అనే అంశంపై అవగాహన కలిగించి విద్యార్థినులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ మాట్లాడుతూ ప్రేమ ఆకర్షణలకు గురై జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. అపద సమయాల్లో 1098కి కాల్ చేసి అత్యవసర సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంఛార్జి ప్రిన్సిపాల్ సీహెచ్. సత్యనారాయణ, ఎస్‌విఎస్ చారి, టి.నాగమ్మ ఎస్.రాంబాబు, పి.రవికుమార్, అహ్మద్ పాష, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



గోవిందరావుపేట : నేడు ప్రపంచవ్యాప్తంగా బాలికలు అన్ని రంగాలలో అద్భుతంగా ప్రతిభను కనబరిస్తూ రాణిస్తున్నారని మండల విద్యాధికారి గొంది దివాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల (బాలికలు)లో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్‌లు బద్దం సుదర్శన్ రెడ్డి, ఆర్షం రాజు, ఎంఈవో గొంది దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో బాలికల పాఠశాల ఉపాధ్యాయులు అన్న మేరి వనజ, పద్మజ, అంజలి, రేణుక, అనిత భాయ్, రాజు, ఎమ్మార్సీ సిబ్బంది విష్ణు, సిఆర్‌పిలు, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

జ్వాలా సేవలు నిరుపమానం : తహసీల్దార్ వీరస్వామి

నవతెలంగాణ-మంగపేట



ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటూ ఇతోధికంగా సాయపడుతున్న జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరూపమానమైనవని తహసీల్దార్ బైరి వీరస్వామి అన్నారు. బుధవారం మండలంలోని కమలాపురం జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 120 మంది పేద పిల్లలకు జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో షూస్, సాక్స్‌లు ఉ తంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసీల్దార్ వీరస్వామి, ఎటూరునాగరం సీఐ రాజులు హాజరై మాట్లాడారు. జ్వాలా యూత్ చారిటబుల్ ట్రస్ట్ సేవ కార్యక్రమాలతో యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, ఉపాధ్య క్షులు పుల్లం శెట్టి అజయ్ కుమార్, కస్పా ముకుందం, కార్యదర్శిలు బండపల్లి రవి, ఆత్మకూరి సతీష్ కోశాధికారులు ముప్పార పు రాజు, కొండపర్తి నగేష్, ప్రచార కార్యదర్శులు గగ్గూరి మహేష్, మహమ్మద్ ఇంతియాజ్, గౌరవ సలహాదారులు కోలగోట్ల నరేష్‌రెడ్డి, చాదా మల్లయ్య సయ్యద్ బాబా, మీడియా ఇన్చార్జి గుగ్గిల సురేష్, జ్వాల చారిటబుల్ సభ్యులు మునిగాల వెంకటేశ్వర్లు, సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావ్, వెంకట్ రెడ్డి, శ్రీధర్, కృష్ణ, రాజేష్, రోహిత్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో 2024 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వరంగల్ జిల్లా ట్రెజరర్ సింగా రపు బాబు, జన్ను ప్రకాష్, జలగం కుమార్, నాగేల్లి కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల అధ్వర్యంలో అడ్మిషన్ డ్రైవ్



నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్ధులకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు అన్నారు. జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను మండలంలోని ముల్కనూరు, పెద్దకిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కళాశాల అధ్యాపక బృందం అధ్వర్యంలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద రావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో పైసా ఖర్చు లేకుండా ఉచిత అడ్మిషన్‌తో పాటు విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు,సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైన్స్ ప్రయోగశాలలు, సబ్జెక్టుల వారీగా ప్రత్యేకమైన శ్రద్ధ, విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే అవగాహన క్లాసులు ప్రత్యేకమైన లైబ్రరీ, అర్హులైన విద్యార్థులకు స్కాలర్ షిప్ సదుపాయంతో పాటు, సేవాభావన్ని పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ ఉందని చెప్పారు. మండలంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బానోతు జోగ్య, వేముల రవీందర్, యూ.శ్రీనివాస్, జి.రాంబాబు, జి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన ఎట్టి వెంకన్న



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న గూడూరు మండలంలోని మర్రి మిట్ట గ్రామానికి చెందినఎట్టి వెంకన్న హైదరాబాదులో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను, మంత్రి, మహబూబాబాద్ పార్లమెంటు ఇంచార్జి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి టికెట్ ఇవ్వాలని కోరారు మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి బరిలో దిగడానికి సిద్ధంగా ఉన్నానని, గత 15 సంవత్సరాలుగా ఇతర సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారని ఈ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ములుగు, పినపాక, భద్రాచలం, ఇల్లందు నియోజకవర్గాలలో ఆదివాసుల జనాభా 6 లక్షలకు పైగా ఉన్నప్పటికీ ఏలాంటి అవకాశాలు ఇప్పటివరకు రాలేదని, ఈసారి ఆదివాసి నైనా తనకు కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరగా తన పేరును కాంగ్రెస్ పరిగణలోకి తీసుకుందని తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శిడం శివ, శిడం మోహన్‌రావు, ములుగు జిల్లా నాయకులు యాలం రమేష్ పాల్గొన్నారు.

రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు నాయకులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు రవిచంద్ర జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండల కాపు నాయకులు ఖమ్మంలోని ఆయన స్వగృహంలో శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి, కేసముద్రం మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి, ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల సుధాకర్, ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, నూకల వెంకటేశ్వర్లు, సాంకేతిక విభాగం అధ్యక్షులు పిన్ని రాము, కార్యవర్గ సభ్యులు గుండు దామోదర్, ఆరుద్రపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సులువుగా వనదేవతల దర్శనాలు

- ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్



నవతెలంగాణ-తాడ్వాయి

ఆదివాసి గిరిజన జాతరైన మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు సులువుగా సాఫీగా వనదేవతల దర్శనాలు అయ్యేవిధంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎండోమెంట్ కమిషనర్ వి.అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మేడారంలోని భక్తుల సౌకర్యార్థం ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను ఎండోమెంట్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మేడారం మహా జాతరకు వచ్చే సందర్శకుల సౌకర్యార్థం ప్రభుత్వం దేవదాయశాఖ 1.5 కోట్లు మంజూరు చేసిందని, ఈ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సందర్శకులు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా త్రాగునీటి సౌకర్యం టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సందర్శకులు ఎక్కువ సేపు వెయిట్ చేయకుండా తొందరగా దర్శనం చేసుకునే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఎండోమెంట్ శాఖ డిఈ రమేష్ ఏఈ స్థానిక మేడారం ఎండోమెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగిపోదాం : పైడాకుల అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి సీతక్క చొరవతో ముందుకు సాగి పోదామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులను అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి సుందరంగా మార్చడమే మంత్రి సీతక్క లక్ష్యం అన్నారు. సీతక్క మంత్రి అయిన మొదటి నెలలోనే మినీ అంగన్వాడీ కేంద్రాలను పునరుద్ధరణ చేసి 14000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తూ మొదటి సంతకం చేశారని, మేడారం జాతరకుగాను 75 కోట్లు మంజూరు చేయించి, భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రతి మండలానికి అంతర్గత రోడ్ల కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, దేపాక కృష్ణ, బద్దం లింగారెడ్డి, జక్కు రణదీప్ గౌడ్, చెరుకుల సురేష్, అర్జుల వాసుదేవ రెడ్డి, వనుకూరి జయమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక రంగాలలో రాణించాలి

ఎస్సార్ విశ్వవిద్యాలయం చాన్స్‌లర్ ఎ.వరదారెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక రంగాలలో ఉన్నతంగా రాణించాలని ఎస్సార్ విశ్వవిద్యాలయం చాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో సార్కరిల్ 24 వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు ఈ ప్రోగ్రాం కన్వీనర్ లెఫ్టినెంట్ రాజేశ్వరరావు నేతృత్వంలో విద్యార్థులు సాంస్కృతిక వస్త్రధారణలతో అలరించారు. ఆయన ముఖ్య అతిథిగా



హాజరై మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ ఈవెంట్ దోహదపడుతుందన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు తమ అభిరుచులను సాంకేతిక, సాంస్కృతిక రంగాలలో ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్చన రెడ్డి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ ఏవీవీ సుధాకర్, అసోసియేట్ డీన్ టి.వినూత్న, జి.శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించాలి

నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులకు దీటుగా కష్టపడి చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని గ్రేటర్ వరంగల్ 31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. బుధవారం న్యూ శాయంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ ఎమ్మార్వో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై ,బెల్ట్ , లంచ్ బాక్స్ తదితర సామాగ్రిని పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పెద్ద మనసుతో రిటైర్డ్ ఎమ్మార్వో వెల్ఫేర్ అసోసియేషన్ మరియు అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆనంద్, వీరారెడ్డి ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువ గల టై,బెల్ట్, ఇడ్లీ పాత్రలు వంట పాత్రలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. తాను కూడా స్వయంగా పాఠశాలకు మైక్ సెట్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎమ్మార్వో అసోసియేషన్ సభ్యులు వీరన్న, వెంకటాద్రి, సుభాష్, నరసింహారెడ్డి నరేందర్ ,అశోక్ కుమార్, కిషోర్ కుమార్ స్వామి ,ఉప్పలయ్య సి.ఎం.డి రాధా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీఆర్ స్కూల్‌లో సీఏపై అవగాహన సదస్సు





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎల్లాపూర్ ఎస్పీఆర్ హైస్కూల్‌లో సూపర్ మేగా కెరీర్ కౌన్సిలింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఏఐ వరంగల్ బ్రాంచి మేనేజర్ రాయబారపు హరిక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లక్ష్యం అన్నది సొంతగా నిర్ధారించుకొని దానికి తగిన సాధన చేయడం వల్ల గమ్యం చేరుకోవచ్చన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత చదువులతో పాటు గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలని దానికి తగిన సాధన చేస్తేనే జీవితంలో స్థిరపడవచ్చన్నారు. శాసన సాంకేతిక పరిజ్ఞానంలో భారత్ ప్రపంచ దేశాలతో పోటీపడుతున్న తరుణంలో సమూలమైన మార్పులను అవలంబిస్తూ కొత్త ఆలోచనలతో రూపకల్పన చేసి భవిష్యత్తుకు సంబంధించిన అన్ని సదుపాయాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయని తెలిపారు. అలాంటి తరుణంలో విద్యార్థులు చార్టెడ్ అకౌంట్ కోర్సు చదివితే గరిష్ట స్థాయిలో వేతనాన్ని పొందవచ్చని తెలిపారు. 140 కోట్ల జనాభాలలో కేవలం 3 లక్షల మంది చార్టెడ్ అకౌంట్‌లో పనిచేస్తున్నట్లు ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీసి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ డైరెక్టర్ జగన్మోహన్, ప్రిన్సిపాల్ శేష గిరిరావు, సీఏ బజాజ్, సీఏలు నికిత, పూజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

హసన్‌పర్తి : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం ఏసీపీ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్, వారిటీమ్ విద్యార్థులకి సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడినట్లైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం సీఐ రవికుమార్, హసన్‌పర్తి ఎస్సై ఎం.సురేష్, కానిస్టేబుల్ కిషోర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తమోడుతున్న రహదారులు

నిత్యం ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
ఒకే రోజు మూడు ఘటనలు.. ఇద్దరు మృతి..

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడంతో పాటు వాహనాల వేగాన్ని అదుపు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతుండడంతో రోజుకో ఘటనతో రహదారులు రక్తంతో తడిసి ముద్దవుతున్నాయి. హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధి ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డు నుంచి అనంతసాగర్ వరకు నిత్యం ఏదో ఒక ఘటనతో వాహనదారులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డు నుంచి ఎల్కతుర్తి వరకు ప్రధాన రహదారికి సెంట్రల్ లైటింగ్‌తో డివైడర్లు ఏర్పాటు చేయాల్సిన పాలకులు ఆదిశగా ప్రయత్నించకపోవడం వల్లే ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఇందుకు పాలక వర్గం పూర్తి బాద్యత వహించాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు నిపుణులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రమాదాలతో ప్రధాన రహదారులు రక్తసిక్తమవ్వడమే కాకుండా ఎంతో మంది క్షతగాత్రులు దుర్భర జీవితాలు అనుభవిస్తూ నరకం చూస్తున్నారని పలువురు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత ఎన్‌హెచ్, కుడా, ఆర్ అండ్ బీ, పోలీసు, ట్రాఫిక్, మున్సిపల్, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు సమన్వయంతో పనిచేసి హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు తీసుకొని వాహనదారుల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఒకే ఘటనలో గాలిలో కలిసిన ఇద్దరి ప్రాణాలు



హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధి నల్లగట్టుగుట్ట సమీపంలోని గంటూర్‌పల్లి క్రాసురోడ్డు బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి ప్రాణాలు గాలిలో కలిసాయి. ఒకరు ఘటన స్థలంలోనే మృతి చెందగా మరొకరు ఎంజీఎంకు తరలిస్తుండగా మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. వివరాల్లోకి వెళితే.. హసన్‌పర్తికి చెందిన కటకం శివకుమార్, చిట్యాల సంపత్‌లు తమ బుల్లెట్ వాహనంపై హన్మకొండ నుంచి హసన్‌పర్తికి వస్తుండగా మార్గమద్యలో నల్లగట్టుగుట్ట సమీపంలోని గంటూర్‌పల్లి క్రాసురోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను వేగంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో వాహనం వెనక కూర్చున్న కటకం శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందగా వాహనం నడుపుతున్న చిట్యాల సంపత్‌తో పాటు వేములవాడ నుంచి హన్మకొండవైపుగా ఆటోలో ప్రయాణిస్తున్న గుండ్ల సింగారంకు చెందిన భూక్య రజిత, దుర్గ తీవ్రంగా గాయపడగా వీరిని చికిత్స నిమిత్తం నగరంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో భూక్య రజిత మృతి చెందినట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

బాలికలు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కడియం కావ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

బాలికలు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కడియం ఫౌండేషన్ చైర్మన్ కడియం కావ్య అన్నారు. మండలంలోని ముప్పారం గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో బాలికల దినోత్సవ కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, కడియం కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం కావ్య మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే అది కేవలం చదువుతూనే సాధ్యమని అన్నారు. అనంతరం



ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలు ముఖ్యంగా ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యా లను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గోనెల సమ్మక్క, కళాశాల అధ్యాపకులు జ్యోతి, ఉపాధ్యాయులు సువర్ణ, ప్రసన్న, సుమ, దేవరాని, శిరీష, సరిత, పద్మ కష్ణవేణి, కవిత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని జయగిరి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఎస్‌జీటీ బొల్లం శ్రీధర్ కుటుంబ సభ్యులు తన తండ్రి సత్యనారాయణ జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.17వేల విలువ చేసే సౌండ్ సిస్టంను బహూకరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బొల్లం మోహన్, బొల్లం శ్రీధర్‌ల చేతుల మీదుగా పాఠశాలకు సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది దాతలను సన్మానించి అభినందించారు.

నేటి నుంచి ప్రత్యేక సదరమ్ క్యాంపుల స్లాట్ బుకింగ్

నవతెలంగాణ-సుబేదారి

నేటి నుంచి ప్రత్యేక సదరమ్ క్యాంపుల స్లాట్ బుకింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్, హనుమకొండ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని కొత్త ,రి-అస్సెస్స్ మెంట్ (సర్టిఫికేట్ గడువు ముగిసిన వారు) దివ్యాంగులకు ప్రత్యేక సదరమ్ క్యాంపులు ప్రాంతీయ నేత్ర వైద్యశాల, ఆర్ ఈ హెచ్, వరంగల్ మెడికల్ బోర్డు,గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, ఉర్సు కరీమాబాద్ మెడికల్ బోర్డుల ద్వారా (3) రోజులు నిర్వహించబడునని డి ఆర్ డి ఓ తెలిపారు. 1కంటి చూపు కోల్పోయిన దివ్యాంగులు ప్రాంతీయ నేత్ర వైద్యశాల, వరంగల్ మెడికల్ బోర్డునందు తేది.1 ఫిబ్రవరి నుండి 3 ఫిబ్రవరి వరకు (3) రోజులు నిర్వహించు క్యాంపునకు సంబంధించి మీ సేవా స్లాట్ బుక్ చేసుకొనుటకు తేది.ఈ నెల 25 మద్యాహ్నం 02:00 గంటలకు స్లాట్లు విడుదల చేయబడును. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమకు కేటాయించబడిన తేదీలలో మాత్రమె ప్రాంతీయ నేత్ర వైద్యశాల వరంగల్ నందు వైద్య పరీక్షలకు హాజరు కావాలన్నారు. 2శారీరక, వినికిడి, మానసిక వికలత్వం కలిగిన దివ్యాంగులు మీ సేవా ద్వారా గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, ఉర్సు కరీమాబాద్ మెడికల్ బోర్డునందు ఫిబ్రవరి 5నుండి 7 ఫిబ్రవరి వరకు(3) రోజులు నిర్వహించు క్యాంపునకు ఈ నెల 25 మద్యాహ్నం 2 గంటలకు స్లాట్లు విడుదల చేయబడును. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమకు కేటాయించబడిన తేదీలలో హనుమకొండ కొత్త బస్టాండు ప్రక్కన గల ఇండోర్ స్టేడియంనందు హాజరు కాగలరు. మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకొనుటకు ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫోటో, వికలత్వమునకు సంబంధిత మెడికల్ రిపోర్టులు (ఎక్స్ రే) చూపించి స్లాట్ బుక్ చేసుకొని స్లాట్ బుక్ అయిన తేదీలలో పైన చూపిన ప్రదేశాలలో మాత్రమె హాజరు అయ్యి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, సదరమ్ క్యాంపునకు ఇదివరకు హాజరై అనర్హులుగా సర్టిఫికేటు పొందిన వారు ఈ క్యాంపు నందు హాజరు కాకూడదని హనుమకొండ జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ కోరారు.